

మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒక్కటే...

- జ్యోతిరావు పూలే

REGD NO : APTEL 16144

# జనస్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడీ : janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 90 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : (17-04-2022) పేజీలు : 10

## కౌలు రైతు కన్నీరు తుడవలేని

# అధికారం ఎందుకు?



అనంతపురం సభలో ప్రసంగిస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్

**అనంతపురం, (జనస్వరం) :** కష్టాల్లో ఉన్న వ్యక్తుల కన్నీరు తుడవలేనప్పుడు అధికారం ఉన్నా, వేల కోట్లు ఆస్తులు ఉన్నా ఏం ప్రయోజనమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతు కన్నీరు పెడుతుంటే ఎక్కడో ఏసీ భవనాల్లో కూర్చొని బతకలేనన్నారు. రాష్ట్రంలో ఉన్న కౌలు రైతులకు అండగా జనసేన పోరాటం చేస్తుందని, ఆత్మహత్యలకు పాల్పడ్డ రైతు కుటుంబాలకు రూ.7 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం దగ్గర ముక్కుపిండి వసూలు చేస్తామని స్పష్టం చేశారు. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా అనంతపురం రూరల్ మండలంలోని మన్నీల గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఆత్మహత్యలకు పాల్పడిన 30 మంది కౌలు రైతు కుటుంబాలకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. రైతుల ఆత్మహత్యలకు గల కారణాలు, కుటుంబ పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ "రాజకీయ లబ్ధి కోసం ఈ యాత్ర చేపట్టలేదు. విత్తు నాటడం దగ్గర నుంచి పంట చేతికొచ్చే వరకు రైతు కష్టం తెలిసినవాడిని కాబట్టే ఈ యాత్ర చేపట్టాను. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక, ప్రభుత్వం నుంచి ఆదరణ లేక కౌలు రైతులు చాలా నష్టపోయారు. సాగు కోసం చేసిన అప్పులు సంవత్సరాల తరబడి పేరుకుపోయి నిరాశ, నిస్పృహలకు లోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. కౌలు రైతు భరోసా యాత్రలో భాగంగా ఉదయం నుంచి ఐదు ప్రాంతాల్లో పర్యటించి ఆత్మహత్యకు పాల్పడ్డ ఐదు రైతు కుటుంబాలను పరామర్శించాను. వారు పడుతున్న బాధలు వింటుంటే కడుపు తరుక్కుపోయింది.

**- చుక్క కన్నీరు తుడవగలిగితే చాలు**

పోరాట యాత్ర సమయంలో, నివర్ తుపాన్ సంభవించినప్పుడు, మండపేట పర్యటనలో కౌలు రైతు కష్టాలను దగ్గరుండి చూశాను. వీరికి అండగా నిలబడాలని ఆనాడే అనుకున్నాను. వేల కోట్లు డబ్బులున్నవాడిని కాదు. మీ అందరి అభిమానంతో సినిమాల్లో నటిస్తే కాస్త డబ్బులు వస్తాయి. ఆ డబ్బు నా పిల్లలు, వారి పిల్లల కోసం దాచేయాలనే ఆశ లేదు. అణగారిన వర్గాలకు మనం ఇచ్చే విలువ పట్ల ఈ సమాజం క్యారెక్టర్ ఆధారపడి ఉంటుంది. ఈ రోజు మొదటి విడతగా 30 మంది కౌలు రైతు కుటుంబాలను పరామర్శించి పార్టీ తరఫున రూ.లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించాం. ఆత్మహత్యలకు పాల్పడిన వారిలో కాపు, బలిజ, రెడ్డి, బోయ,

వివరాలు 3 లో ...



మృతి చెందిన కౌలు రైతు కుటుంబాలకు చెక్కును అందజేస్తున్న దృశ్యం

## 'అమ్మ ఒడి'కి మంగళం పాడేందుకే ఆంక్షలు



**అమరావతి, (జనస్వరం) :** వైసీపీ ప్రభుత్వం తన పథకాలను తానే కాలగర్భంలో కలిపేసుకొనేందుకు సిద్ధమైందని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. అందులో భాగంగానే 'అమ్మ ఒడి' పథకాన్ని క్రమంగా పక్కకు పెట్టేసేందుకే ఆంక్షలు విధిస్తోంది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఈ పథకం నుంచి ఒక్క నయా పైసా కూడా లబ్ధిదారులకు ఇవ్వకుండా ఎగ్గొట్టారు. లబ్ధిదారులు ప్రశ్నిస్తే జులైలో ఇస్తాం అని చెప్పారు. రాబోయే విద్యా సంవత్సరంలో కూడా అమ్మ ఒడి డబ్బులు ఇవ్వకుండా ఎలా తప్పించుకోవాలా అని ఇప్పటి నుంచే జగన్ రెడ్డి ప్రభుత్వం ఆలోచనలు మొదలు పెట్టింది. అందులో భాగంగానే విద్యుత్ వాడకం 300 యూనిట్లు దాటితే అమ్మ ఒడి కట్ చేస్తామని ప్రకటించారు. వేసవి కాలంలో విద్యుత్ వాడకం కచ్చితంగా పెరుగుతుంది. ఇప్పటి వాడకం ప్రకారం చూస్తే కచ్చితంగా ఎక్కువ యూనిట్లు ఉంటాయి. కావాలనే ఈ సమయాన్ని ఎంచుకొని అమ్మ ఒడి పథకానికి పేద తల్లులను అనర్హులను చేసేందుకు వైసీపీ ప్రభుత్వం సిద్ధ మైంది. పేదలు చాలా చోట్ల చిన్నచిన్న ఇళ్ళలో నివాసం ఉంటారు.. వాళ్ళకు నాలుగైదు వాటాలకు ఉమ్మడి మీటర్ ఉంటుంది. అప్పుడు కచ్చితంగా ఎక్కు వ విద్యుత్ వాడకం నమోదు కావచ్చు. ఇలాంటి నిబంధనతో లబ్ధికి దూరం అవుతారు. అలాగే ఆధార్ కార్డులో జి ల్లా పేర్లు మార్చుకోవాలి అనే నిబంధన కూడా ప్రజలను మండుటెండల్లో ఆధార్ కేంద్రాల ముందు నిలబెడుతుంది. కాయకష్టం మీద బతికేవాళ్ళు ఆధార్ కార్డులో మార్పులకు కచ్చితంగా పనులకు కనీసం రెండు మూడు రోజులు దూరం కాక తప్పదు. ఏదో విధంగా పేద తల్లులను అమ్మ ఒడికి దూరం చేయడమే ప్రభుత్వ ఉద్దేశంగా కనిపి స్తోంది. పథకం తొలి నుంచి కూడా ప్రభుత్వం మాట మారుస్తూనే ఉంది. పేద తల్లులు తమ బిడ్డలను చదివించు కొనేందుకు డబ్బులు ఇస్తానని ప్రచారంలో చెప్పుకొని... అమలు చేసే సమయంలో ఒక బిడ్డకే ఇస్తామని

వివరాలు 3 లో ...



## జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను విమర్శిస్తే ఖబర్దార్

**- రైతాంగాన్ని నట్టేట ముంచిన వైసీపీ ప్రభుత్వం**

**- బాధిత రైతు కుటుంబాలకు రూ. 7 లక్షలు ఇప్పించిన ఘనత పవన్ కళ్యాణ్‌దే**

**- మరోసారి అవాకులు పేలితే ప్రతిఘటిస్తాం**

**- అనంతపురం జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హెచ్చరిక**

అనంతపురం, (జనస్వరం) : బలవన్మరణాలకు పాల్పడిన కౌలు రైతు కుటుంబాలను ఆదుకునేందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన రైతు భరోసా యాత్ర విజయవంతం కావడం వైసీపీ నేతలకు మింగుడు పడడం లేదు.

వివరాలు 3 లో ...

## కందుకూరులో ఘనంగా అంబేద్కర్ దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా ఇటుకలపల్లి ఎస్సై శ్రీకాంత్**



అనంతపురం (జనస్వరం) : రూరల్ మండలంలోని కందుకూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీ కాంత్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముందుగా "అంబేద్కర్ యువత - కందుకూరు" ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభం చేశారు.

వివరాలు 3 లో ...

# మన చదువులు - ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు



## ఎడిటోరియల్

కడప జిల్లాకు చెందిన శ్రీనివాస్ ఇంట్లో ఆర్థికపరిస్థితి బాగోలేకపోవడంతో 10వ తరగతిలోనే చదువలకు స్వస్తి చెప్పి, కుటుంబాన్ని పోషించడం కోసం కులీ పనులకు వెళ్ళడం మొదలుపెట్టాడు. చిత్తూరు జిల్లాకు చెందిన మురళి బీటెక్ చదివి కూడా తిరుపతి నుండి రంగంపేట వరకు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అదే జిల్లాకు చెందిన మరొక యువకుడు నాగార్జున ఎంబిఏ చదివి ఉద్యోగ అవకాశాలు లేక ఒక కిరణషాప్ పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కిరణ్ ది కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితే. దీనితో అతనికున్న ఎకరం పొలంలో వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శ్రీనివాస్, మురళి మరియు కిరణ్ ఇలా ఒక ప్రాంతానికి చెందిన యువత మాత్రమే కాదు, రాష్ట్రంలో అన్నీ ప్రాంతాల్లో ఏ యువతిని అడిగిన, ఏ యువకుణ్ణి అడిగిన ఇదే పరిస్థితి. కొందరు చదివిన చదువులకు ఉద్యోగాలు లేక పనులుకెళ్తే మరికొందరు ఉద్యోగం చేయడానికి కావల్సిన మెళకువలు లేకపోవడంతో పనుల్లో చేరగా ఇంకొందరు చదువుకోవడానికే వారి ఆర్థిక పరిస్థితి సరిగ్గా ఉండేది కాదు. చదివిన చదువులకు ఉద్యోగాలు లేక కొందరు, ఉన్న అతి కొద్ది ఉద్యోగాలకు కావల్సిన మెళకువలు లేకపోవడంతో మరికొందరు, చదుకోవడానికీ ఆర్థిస్తోమత లేక ఇంకొందరు.. ఇలా రాష్ట్రంలోని చాలామంది యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా కులీ పనులు, వ్యవసాయ పనులు, ఆటోలు నడుపుకుంటూ, ట్యూషన్లు చెప్పుకుంటూ బతుకు వెళ్లదీస్తున్నారు. మరికొందరు. వేరే ప్రాంతాలకు / రాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారు.

కళాశాల యునివర్సిటీ స్థాయిల్లో విద్య ప్రమాణాలు. పెంచి తద్వారా ఉద్యోగం సాధించుకోవడానికి కావల్సిన మెళకువలు చెప్పడంలో. ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యింది. ప్రస్తుత రాష్ట్రంలో గల దాదాపు అన్నీ కళాశాలలు యునివర్సిటిల్లో చదువులు అంతంత మాత్రమే. చదివిన చదువులకు, చేయబోయే ఉద్యోగాలకు సంబంధం లేకుండా తయారయ్యింది పరిస్థితి. విద్యార్థి చదివిన చదువులకు, తాను చేయబోయే ఉద్యోగానికి ఏమాత్రం పొంతనలేదు. దేశ రాష్ట్రాల్లో ఈ పరిస్థితి మారాలి. నాయకులు మార్చాలి. యుద్ధ ప్రాతిపదికన చదువుల మీద నిర్ణయాలు తీసుకొని, మెరుగైనవిద్యతో పాటు దానికి సంబంధించి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పించాలి. అప్పుడే దేశమైన, రాష్ట్రమైన అభివృద్ధి పథంలో ముందుకెళ్తుంది. ఇప్పుడున్న యువతకు/విద్యార్థులకు కావలిసింది మూస పద్ధతితో కూడిన చదువులు కాదు. యువత తమను తాము మెరుగుపరచుకునే విధంగా, వాళ్ళు ఉద్యోగం చేయడమే కాదు, పరిశ్రమలు స్థాపించి మరో నలుగురికి ఉద్యోగం ఇచ్చేలా తయారు చేయాల్సిన బాద్యత ప్రభుత్వం మీద ఎంతైనా ఉంది. అప్పుడే వలసలు, నిరుద్యోగిత, విదేశాలకు వెళ్ళే యువతను దేశ రాష్ట్రాల్లోనే ఉండే విధంగా చేయగలం. ఒక దేశ సామెత ప్రకారం "ఒక దేశం యొక్క నిజమైన సంపద, ఆ దేశ యువతే" అని అనడంలో ఎటువంటి సందేహం లేదు. మరి అలాంటి యువతను నిరుద్యోగులుగా, కూలీలుగా మార్చే ప్రభుత్వాలు మారాలి. రాజకీయ విధానాలు మారాలి. మన దేశ రాష్ట్ర రాజకీయాలు వారి భవిష్యత్తుకు గొడ్డలి లాంటిది కాకూడదు. ఒక దేశం యొక్క నిజమైన పెట్టుబడి, ఆ దేశంలో గల విద్యమీద పెట్టడమే. ఒక ఇంజినీర్, ఒక డాక్టర్, ఒక న్యాయవాది, ఒక ఉపాధ్యాయుడు, ఒక పోలీసు, ఒక వ్యాపారవేత్త.. ఇలా అన్నింటికీ చదువుతో ముడిపడుంది. ఒక పోలీసు సక్రమంగా విధులు నిర్వహిస్తే, సమాజంలో దొంగతనాలు దోపిడులు అన్యాయాలు తగ్గుముఖం పడతాయి. ఒక న్యాయవాది న్యాయం వైపు నిల్చి వాదిస్తే ధర్మం గెలుస్తుంది. ఒక డాక్టర్ అన్ని జాగ్రత్తలతో రోగిని పరీక్షించి వైద్యం చేస్తే, రోగి కోలుకుంటాడు. ఒక బి ఉపాధ్యాయుడు విద్యను, పరీక్షల్లో మార్కులు ర్యాంకులు సంపాదించే సాధనంగా కాకుండా%"% విద్యార్థి అభివృద్దే, దేశ అభివృద్ధి అని తలచి భోదించినప్పుడే దేశ రాష్ట్ర ముఖచిత్రం మారుతుంది.

చదివే స్థాయిలో రిజర్వేషన్ ఉంచొచ్చు కానీ, ఉద్యోగాల ఎంపిక అర్హత విషయంలో రిజర్వేషన్ కు అంతా ప్రాముఖ్యత ఇవ్వాల్సిన అవసరం లేదు. అన్ని ఉద్యోగాల్లో కాకపోయినా, ఉన్నతస్థాయి. (ఆఫీసర్ స్థాయి) ఉద్యోగాల్లో రిజర్వేషన్ వీలైతే పూర్తిగా తొలగించే (వీలు లేనప్పుడు క్రమక్రమంగా ఆఫీసర్ స్థాయి ఉద్యోగాల్లో రిజర్వేషన్ శాతం తగ్గించే) విధంగా చర్యలు తీసుకొని ప్రతిభకే పట్టం కడితే... అప్పుడు నిజంగా అర్హత కలిగిన నిరుద్యోగులు మాత్రమే ఎంపిక అవుతారు. ఆవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తద్వారా రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకెల్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇవన్నీ జరగాలంటే తక్షణమే ప్రభుత్వము అవలంబిస్తున్న విద్యా విధానాలను ఎంతైనా మార్చాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల శాతాన్ని పెంచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి. ప్రైవేట్ పాఠశాలలను అదుపులో ఉంచి, మార్కులు ర్యాంకులు వెనుక పరిగెత్తే సంస్కృతిని మార్చల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్నిచోట్ల విద్యను వ్యాపారం చేసే ప్రైవేట్ వ్యక్తులను, సంస్థలను అదుపులో ఉంచేలా చర్యలు తీసుకోవాలి. విద్య అనేది తప్పకుండ ప్రభుత్వ పరిధిలో ఉంచాల్సిన అతి ముఖ్యమైన విషయం.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల/కళాశాలలో నాణ్యమైన విద్యను భోధించే వైపుగా అడుగులేయాలి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థికి వృత్తి విద్య కోర్సులతో పాటు, విద్యార్థి యొక్క ఇష్టం వైపుగా అడుగులేసే విధంగా ప్రోత్సహించాలి. తద్వారా విద్యార్థి చదువులు ముగిశాక, ఉద్యోగాలు వెతుక్కునే పరిస్థితి రాదు. విద్యార్థి చదువులో ఉండగానే వారు భవిష్యత్తులో ఏమి కావాలో, దానికి ఇప్పటినుండే ఏమి చేయాలో అనే ఒక స్పష్టమైన అవగాహన వస్తుంది. ఒక ప్రావీణ్యం కలిగిన ఇంజినీర్ బ్రిడ్జ్/రహదారి నిర్మిస్తేనే అది కొన్ని సంవత్సరాలపాటు నిలుస్తుంది. అరకొర చదువులు చదివి, డిగ్రీలు సంపాదించి తద్వారా వారికి తెలిసిన రాజకీయ నాయకుల ద్వారా లేదా ఆర్థికస్తోమత బాగుంటే, ఉద్యోగానికి కావల్సిన అర్హతలు లేకపోయిన డబ్బులు కట్టి, ఉద్యోగాలు కొనుక్కొని ఇంజినీర్లు, డాక్టర్లు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు అయితే దేశం రాష్ట్రం అభివృద్ధి వైపు ప్రయాణించలేవు.

ప్రపంచంతో మన యువత పోటీ పడేలా ఎప్పటికప్పుడు, మన విద్య విధానాలను సమీక్షించుకుంటూ.. ఏమైనా మార్పులు చేర్పులు అవసరమైతే మన విద్య విధానాల్లో అవి అవలంబించి తద్వారా ప్రపంచానికి అవసరమయ్యే యువతను, నైపుణ్యాన్ని సాధించే దిశగా అడుగులేయాలి. ఎప్పటికప్పుడు విద్యార్థుల చేత సెమీనార్లు నిర్వహిస్తు, వారిని ప్రభుత్వ అభివృద్ధిలో భాగం చేస్తూ వారి నిర్ణయాలు పరిగణలోకి తీసుకోవాలి. గ్రామ మండల స్థాయిల్లో విద్యర్థులను భాగస్వామ్యం చేసి, వాళ్ళను వివిధ సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా చేయాలి. పాఠశాల స్థాయి నుండే వారికి సేవాగుణం అలవరచాలి. వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన ఒక ప్రత్యేక పాఠాన్ని ప్రవేశపెట్టాలి. దానికోసం ఇప్పుడున్న ఉపాధ్యాయిని/ ఉపాధ్యాయులను అన్నీ విధాలుగా ప్రోత్సహించి వాళ్ళను సన్నద్ధం అయ్యేలా చూడాలి. విద్యార్థి దశలోనే పిల్లలకు మానవతా విలువలు నేర్పించాలి. తద్వారా సమాజంలో జరిగే అత్యాచారాలు, ఆడవారి మీద దాడులు తగ్గుముఖం పడతాయి. ప్రభుత్వ పాఠశాల/కళాశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుడు/ఉపాధ్యాయునులు వాళ్ళ సొంత బిడ్డల వలె విధ్యార్థులకు భోదించి జాగ్రత్తలు తీసుకోవాలి. కొంత మంది కేవలం నెల జీతం అందుకొని, కేవలం విద్య అనేది పాఠ్యాంశ పుస్తకాలకే సంబంధించినది, మార్కులు ర్యాంకులకు సంబంధించినది అనే అభిప్రాయాన్ని వీడనాడలి. ఉపాధ్యాయులు భోదించిన విషయాలే విద్యార్థులకు అతి ముఖ్యం కనుక ఉపాధ్యాయుల్లో ఉన్న ఇలాంటి కొంత మంది కేవలం జీతం కోసం అనే ఆలోచన వీడనాడి ఒక దేశానికి అవసరమయ్యే విద్యార్థులను తయారుచేస్తున్నాం అని భావించాలి.

నేటితరం తల్లిదండ్రులు కూడా పిల్లల మీద ఒత్తిడి లేకుండా చేసి, వాళ్ళను వారి భవిష్యత్తుకు సంబంధించి స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాలి. మార్కులు ర్యాంకులు చుట్టూ పిల్లల విధ్యాభ్యాసాన్ని చూడకూడదు. వారు మానసికంగా ఎదిగేవిధంగా, సొంత నిర్ణయాలు. తీసుకునేలా. వాళ్ళకు వివిధ విషయాల పట్ల అవగాహన కలిపించే విధంగా చొరవ చూపాలి. చదువంటే కేవలం ఉద్యోగం తెచ్చుకొని తద్వారా సంపాదించే డబ్బు అనే 'భ్రమలోనుండి బయటకు వచ్చి చూడాలి. మన చదువులు, ఒకరు పెట్టిన కంపెనీలో ఉద్యోగం చేయడానికే కాదు... మన విద్యార్థులే యువతే స్వతహాగా ఒక కంపెనీ పెట్టి నలుగురికి ఉద్యోగం ఇచ్చి ఉపాధి కలిగించేలా మన విధ్యావిధానాలు మర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ విధంగా మన దేశ రాష్ట్ర యువతను ప్రోత్సహించాలి. మన దేశ యువత ఇక్కడే ఉండి, వివిధ సాఫ్ట్వేర్ సంస్థలను, కంపెనీలను, చిన్న తరహా మధ్యతరహా పరిశ్రమలను స్థాపించి విదేశీయులు సైతం మన కంపెనీల్లో పనిచేయడానికి, మన దేశం వైపు చూసే పరిస్థితి తీసుకురావాలి. మన దేశ రాష్ట్ర జ్ఞాన సంపద అయిన మన దేశ యువతను వేరే దేశాలకు పోకుండా, మన దేశ అభివృద్ధికే తోడ్పడేలా, వారికి ఇక్కడే మంచి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి.

ప్రపంచంలో ఏదైనా కొత్త ఆవిష్కరణ జరిగిందంటే, ఇతర దేశాల వైపు చూసే మన దేశ ప్రజల పరిస్థితి మారాలంటే, మన దేశం రాష్ట్రంలో గల విద్యర్థులకు పాఠశాల స్థాయి నుండే వారికి ప్రయోగాలు, ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలి. ప్రపంచ మార్కెట్ మన వైపు చూసేలా మన కొత్త ఆవిష్కరణలు జరగాలి. విద్యర్థులను శాస్త్రవేత్తలుగా ఎదిగేలా తద్వారా మానవాళికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేసేలా పాఠశాల స్థాయి నుండే మొదలయ్యే విధంగా. తోడ్పాటు అందించాలి. ఈ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మన భారతదేశాన్ని జ్ఞాన భారతంగా చూసే రోజులు కనిపిస్తాయి. ఈ విధంగా దేశం రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే, ప్రపంచ దేశాల ముందు భారతదేశం అగ్రగామిగా నిలుస్తుంది. అది నాణ్యమైన విద్యతోనే సాధ్యం అవుతుంది. చివరగా "అవసరం ఒక కొత్త ఆవిష్కరణకు ఎలా అయితే దారితీస్తుందో", "నాణ్యమైన విద్యవిధానం, ఉత్తమ విలువలు" ఒక దేశ భవిష్యత్తును మారుస్తాయి అని అనడంలో ఎటువంటి సందేహం లేదు.

By
కొన్నిపాటి రవి
ట్విట్టర్ ఐడి : @KPR_India

# కౌలు రైతు కన్నీరు తుడవలేని అధికారం ఎందుకు ?

(మొదటి పేజీ తరువాయి )

మైనార్టీ ఇలా అన్ని కులాలు, మతాల వారు ఉన్నారు. అన్నం తినేటప్పుడు ఏ కులం వాడు పండించాడని చూడం. వడ్డించే చేయిది ఏ మతం అని చూడం. అలాంటింది పండించే రైతులను కులం పేరుతో వైసీపీ పార్టీ విడగొట్టింది. రైతులకు కులాలు అంటగట్టింది. నేను మాటల మనిషిని కాదు. అలాగని అద్భుతాలు చేస్తానని చెప్పను. కౌలు రైతు కుటుంబ సభ్యుల కళ్ల నుంచి కారే కన్నీటి చుక్కను తుడవగలిగితే చాలు. కచ్చితంగా చెబుతున్నాను జనసేన పార్టీ అధికారంలోకి వస్తే కన్నీరు తుడిచే ప్రభుత్వం అవుతుంది.

• కౌలు రైతు బిడ్డల భవిష్యత్తు కోసం సంక్షేమ నిధి

ఉదయం గొట్లూరులో మైనార్టీ వర్గానికి చెందిన శ్రీ నిట్టూరు బాబు అనే కౌలు రైతు కుటుంబాన్ని పరామర్శించడానికి ఆయన ఇంటికి వెళ్లాను. ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. చదువుకోవాలనే ఆశ ఉన్నా ఆర్థిక స్థోమత సహకరించక చదువు మధ్యలోనే ఆపేసి చిన్న చిన్న పనులు చేసుకుంటున్నారు. ఇద్దరు ఆడపిల్లల్లో హలీమా ఎస్.ఐ. అవ్వాలని ఉందని అంటే కోచింగ్ ఇప్పిస్తానని మాట ఇచ్చాను. హసీనా కూడా పైచదువులు చదువుతానంటే అండగా ఉంటానని చెప్పాను. ఆ ఒక్క కుటుంబానికే కాదు రాష్ట్రంలో చనిపోయిన ప్రతి కౌలు రైతు కుటుంబానికి జనసేన పార్టీ తరఫున అండగా ఉంటాం. వారి బిడ్డలకు బంగారు భవిష్యత్తు అందేలా చూస్తాం. రూ.లక్ష ఇచ్చి చేయి దులుపేసుకోం. ప్రతి కౌలు రైతు బిడ్డల భవిష్యత్తు తీసుకుంటాం. ఇందుకోసం ప్రతి జిల్లాకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం. ప్రతి జిల్లాలో బిడ్డల చదువులకు అయ్యే ఖర్చులో సగభాగం నేను భరిస్తాను. మిగిలిన సగం జిల్లా నాయకులు ఇస్తారు.

• సీబీఐ దత్తత తీసుకొనే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

మనం కౌలు రైతుల సమస్యల గురించి మాట్లాడితే వైసీపీ అగ్ర నాయకత్వం వ్యక్తిగతంగా దూషిస్తోంది. మనం సత్యం మాట్లాడతాం. కాబట్టి మనం మాట్లాడే మాటలు వాళ్లకు సూటిగా తగలడంతో ఇష్టమొచ్చినట్లు తిడుతున్నారు. వాళ్లందరికీ ఒకటే చెబుతున్నాను. నన్ను సీబీఎన్ దత్తపుత్రుడు అంటే మిమ్మల్ని సీబీఐ దత్తపుత్రుడు అంటాను. వైసీపీలో కీలకమైన నాయకులను ప్రేమగా దత్తత తీసుకోవడానికి సీబీఐ సిద్ధంగా ఉంది. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయి. అలాగే జనసేన పార్టీని తెలుగుదేశం పార్టీ బీ టీం అంటే ... మీ పార్టీని చర్లపల్లి జైల్ షటిల్ టీం అని పిలవాల్సి ఉంటుంది. మీరేమైనా మహాత్మ గాంధీ, సుభాష్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, కన్నెగంటి హనుమంతులా దేశ సేవ చేశారా? ఆర్థిక నేరాలకు పాల్పడి 16 నెలలు జైల్లో కూర్చొని వచ్చారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. మీరు మమ్మల్ని ఎంత దెబ్బకొట్టాలని చూస్తే మేము అంత రాటుదేలుతాం. కౌలు రైతుల ఆత్మహత్యల సమస్యను బయటకు తీసుకొచ్చి మాకు నివేదిక ఇచ్చింది రైతు స్వరాజ్య వేదిక అనే స్వచ్ఛంద సంస్థ. వారు ఇచ్చే నివేదికతోపాటు జిల్లా స్థాయిలో సమాచార హక్కు చట్టం కింద మా నాయకులు సేకరించిన సమాచారాన్ని క్రోడీకరించాం. మా నాయకులు డోర్ టూ డోర్ వెళ్లి సర్వే చేసి ఆత్మహత్యలు నిజమేనని నిర్ధారించుకున్నాక యాత్రను ప్రారంభించాం. ఒక పార్టీగా మేమే మా కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాద బీమా ఇస్తున్నప్పుడు.. ప్రభుత్వంలో ఉండి ఆత్మహత్యలకు పాల్పడ్డ కౌలు రైతులకు రూ.7 లక్షల నష్టపరిహారం ఇవ్వలేరా? కౌలు రైతు కుటుంబాలకు న్యాయం జరిగే వరకు జనసేన పార్టీ పోరాడుతుంది. ప్రభుత్వం దగ్గర ముక్కుపిండి రూ.7 లక్షలు నష్టపరిహారం వసూలు చేస్తుంది. జనసేన పార్టీ అధికారంలోకి వస్తే అనంతపురాన్ని ఇండస్ట్రీయల్ కారిడార్ గా తీర్చిదిద్దుతాం. పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తాం. ఈ కార్యక్రమంలో పార్టీ పీఏసీ సభ్యులు శ్రీ కె.నాగబాబు గారు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి, శ్రీ విజయ్ కుమార్ అనంతపురం, చిత్తూరు జిల్లాల అధ్యక్షులు శ్రీ టి.సి.వరుణ్, డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, పార్టీ నేతలు శ్రీ చిల్లపల్లి శ్రీనివాస్, శ్రీ కళ్యాణం శివశ్రీనివాస్, శ్రీ రాందాస్ చౌదరి, శ్రీ సాకె పవన్ కుమార్, శ్రీ మంజునాథ్ గౌడ్, శ్రీ భైరవ ప్రసాద్, శ్రీ పెంద్యాల హరి, శ్రీమతి పసుపులేటి పద్మావతి, శ్రీమతి పెంద్యాల శ్రీలత, శ్రీ భవానీ రవికుమార్, శ్రీ జయరామ్ రెడ్డి, శ్రీ ఈశ్వరయ్య, శ్రీ పత్తి చంద్రశేఖర్, శ్రీమతి ఆకేపాటి సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

( మెదటి పేజీ తరువాయి )

## జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే ఖబర్దార్

అందుకే వైసీపీ నేతలు పవన్ కళ్యాణ్ గారిపై విమర్శలు గుప్పిస్తున్నారు. వైసిపి నేతలు చేస్తున్న వ్యాఖ్యలు హేయమని జనసేన జిల్లా అధ్యక్షులు టీ.సి.వరుణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఖండించారు. బుధవారం సప్తగిరి సర్కిల్ లోని జనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యక్రమాల నిర్వహణ కార్యదర్శి భవానిరవికుమార్, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి, ఈశ్వరయ్య, రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి సాకే మురళి హాజరయ్యారు.

## ‘ అమ్మ ఒడి’ కి మంగళం పాడేందుకే ఆంక్షలు

జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసింది. 2021-22 విద్యా సంవత్సరానికి వచ్చేసరికి లబ్ధి ఇవ్వకుండా ఎగ్గొట్టారు. 2022-23లో కూడా అమ్మ ఒడికి విద్యార్థులను దూరం చేసే పనిలో ఉన్నారు. క్రమంగా ఈ పథకానికి మంగళం పాడబోతున్నారు. ప్రణాళిక లేని వైసీపీ ప్రభుత్వం మొదలుపెట్టిన నవరత్నాల్లో ఒక్కో రత్నం రాలిపోతుందని ప్రజలు గ్రహిస్తున్నారని శ్రీ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

## కందుకూరులో ఘనంగా అంబేద్కర్ దినోత్సవ వేడుకలు

అనంతరం అంబేద్కర్ ఫోటోకు పూలదండను వేసి నివాళులు అర్పించారు. ఎస్సై శ్రీకాంత్ గారు యువతను ఉద్దేశించి మాట్లాడుతూ అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఆశయ సాధన కోసం నిరంతర కృషీవలుడు డా. బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ లాంటి మహనీయుల భావజాలం, ఆశయాలను ప్రతీ పౌరుడు మార్గదర్శకంగా తీసుకుని నవసమాజ, సమసమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ గారి ఆశయ సాధనకోసం ప్రతి ఒక్క యువత కృషి చేయాలని కోరారు. భారత దేశంలో వెనుకబడిన వర్గాల్లోని ప్రజలకు కనీస హక్కులు, సామాజిక హోదా కల్పించడానికి విశేష కృషి చేశారు. సామాజిక స్థితి మరింత బాగుపడాల్సిన అవసరం ఉన్నా, అనాదిగా దళిత ప్రజలపై సాగుతున్న అరాచకాన్ని తెరపైకి తీసుకొచ్చి కనీసం చట్టం దృష్టిలో వారికి సమానత్వాన్ని కల్పించగలిగారు. మేథస్సు వంశపారంపర్యంగానే రానక్కరలేదని చెప్పడానికి అతను ఒక గొప్ప ఉదాహరణ.” అని అన్నారు. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఒక ప్రభుత్వాన్ని ఏర్పరచడం కాదు. సాటి మనుషుల పట్ల గౌరవ, పూజ్య భావం కలిగి ఉండడమే అసలైన ప్రజాస్వామ్యం” అని చెప్పిన కరుణాహృదయుడు, గొప్ప దార్శినికుడని అన్నారు. అంబేద్కర్ కలగన్న సామాజిక ప్రజాస్వామ్యం సాధించడంలో మనం ఇంకా సఫలం కాలేదని, అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం, కుల, మత రహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని గుర్తు చేస్తూ, యువత అంతా కలసి అంబేద్కర్ కలలుగన్న సమాజం వైపు శ్రమించాలని కోరారు. అలాగే చట్టాలపై అవగాహన కల్పిస్తూ రిట్ల గురించి తెలియజేశారు. ఆ రిట్లు సామాన్య ప్రజలకు ఏ విధంగా సహకరిస్తాయో వివరిస్తూ ” జై భీమ్ ” సినిమా గురించి వివరించారు. పోలీసు వ్యవస్థ తప్పు చేస్తే కోర్టు శిక్షలు, సామాన్యుడికి చట్టాలు, తన హక్కుల గురించి ఈ సినిమా తెలియజేస్తుందని తెలిపి ప్రతి ఒక్కరూ చూడాలన్నారు. సాయంత్రం అంబేద్కర్ గారి ఫోటోతో గ్రామం మొత్తం ఊరేగింపు చేశారు. అంబేద్కర్ గారి ఆశయాలను, సిద్ధాంతాలను అందరికీ తెలియజేసేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి. ప్రశాంత్, ఎంపిటిసి పెద్దప్పయ్య, అంబేద్కర్ యువత, గ్రామ పోలీసు ఇంచార్జ్ గౌస్, తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం



ఆముదాలవలస, (జనస్వరం) :శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గములో ఇటీవలే ప్రమాదానికి గురి అయ్యి ఒక నిరుపేద కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో కొత్తకోట నాగేంద్ర గారి ఆధ్వర్యంలో 15వేల రూపాయలు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు ఆ కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేనపార్టీ భవిష్యత్తులో ఏటువంటి కష్టం వచ్చిన, ఏ పరిస్థితిలోనైన మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీ అంపిలి. విక్రమ్, సంగం నాయుడు, కొల్ల.జైరాం, తులగాపు.మౌళి, రాంసాయి, కృష్ణ, కొత్తకోట. శ్రీను, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారీస్వరం

### విద్యార్థుల బడి బాటకు గండి - ఆంక్షల ‘అమ్మ ఒడి’

“మేడి పండు చూడు మేలిమై ఉండు పొట్ట విప్పి చూడు పురుగులుండు” అని వేమన ఏనాడో చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో పేరుకు పథకాలు ఉండు వాటికి నియమాలు మెండు. అప్పుడు ఆర్భాటంగా ప్రచారాలు ఇప్పుడు ఆంక్షల అడ్డు గోడలు నవ రత్నాలు అంటూ జనాలను నమ్మించి పీఠం ఎక్కి, వాటి పేరిట అప్పులు చేస్తూ చిట్టచివరికి ఇచ్చిన వాగ్దానం మరిచి ఎన్నో ఆంక్షలు పెట్టటం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఫల్యం అనే చెప్పాలి. ఒక పథకం ప్రవేశ పెట్టేటప్పుడు నిర్దిష్ట నియమ నిబంధనలు ఉంటాయి కానీ జగన్ రెడ్డి ప్రభుత్వ తీరే వేరు.

సామాన్యుని కనీస అవసరాల్లో విద్య ఒకటి. ఎవరి స్థోమతను బట్టి వారు ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రయివేటు పాఠశాలల్లో చదివిస్తూ ఉంటారు. అలాంటి నిరుపేద, పేద కుటుంబాల విద్యార్థులకు, ప్రభుత్వ లేదా ప్రైవేటు పాఠశాలల్లో చదివించే పిల్లలకు అమ్మ ఒడి పథకం వర్తింప చేస్తూ ఆర్థిక సాయం కింద ఏడాదికి రూ.15,000 ఆర్థిక సహాయం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉన్న విద్యార్థులందరికీ ఈ అమ్మఒడి పథకం వర్తిస్తుంది. ఉద్దేశ్యం మంచిదే. బడిబాట పట్టేలా ప్రోత్సాహం అందించే ఈ పథకాన్ని అభినందించి తీరాలి. అందించే అలాంటి పథకం అమలు చేసే ప్రక్రియలో కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది ప్రభుత్వం. తెల్ల రేషన్ కార్డు ఉండాలి, లబ్ధిదారుడు తల్లికి చెల్లుబాటు అయ్యే ఆధార్ కార్డు ఉండాలి, ఈ పథకం ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు వర్తిస్తుంది.

విద్యార్థులు కనీసం 75% హాజరును కలిగి ఉండాలి. ప్రభుత్వ ఉద్యోగస్థులు ఈ పథకానికి అర్హులు కాదు అని నియమ నిబంధనలు పెట్టారు. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి బడి బాట అంటూ 2020లో ప్రారంభించిన ఈ జగనన్న అమ్మ ఒడి పథకం ఉన్న స్థితి నేడు మారిన ఆంక్షలు అడ్డుగోడల్లా మారి విద్యార్థులకు నష్టం కలిగించేలా మారింది 75% హాజరు శాతం అంటే మంచి ఉద్దేశ్యమే. పాఠశాలకు హాజరు కానప్పుడు ఈ పథకానికి అర్హులు కారు అప్పటి 6 నియమాలను సవరిస్తూ ఈ విద్యా సంవత్సరానికి 12 కొత్త నియమాలను పెట్టారు. విద్యుత్తు వినియోగానికి విద్యకు పొత్తు పెట్టారు.

1. 75 శాతం హాజరు ఉండాలి (నవంబర్ 8 నుండి ఏప్రిల్ 30 వరకు)
2. బియ్యం కార్డు కొత్తది ఉండాలి
3. కరెంట్ బిల్లు 300 యూనిట్ల కన్నా తక్కువ వాడకం ఉండాలి
4. ఇంటి మ్యాపింగ్ లో పిల్లవాడు తల్లి ఒకే మ్యాపింగ్ లో ఉండాలి
5. కొత్త జిల్లాల పేరు మార్పు చేయించాలి
6. అప్డేట్ ఈ కేవైసీ పిల్లవాడికి చేయించుకోవాలి
7. వాలంటీర్ల దగ్గర విద్యార్థి యొక్క పేరు, వయసు సరిచూసుకోవాలి
8. బ్యాంక్ అకౌంట్ నెంబర్ ఆధార్ లింక్ అయిందో లేదో చెక్ చేసుకోవాలి
9. ఆధార్ నెంబర్ ఫోన్ నెంబర్ తో లింక్ చేయించుకోవాలి
10. మీ బ్యాంకులో అమౌంట్ గాని లేకపోతే కొంత అమౌంట్ వేసి ఉండాలి. బ్యాంక్ అకౌంట్ రన్నింగ్ లో ఉండాలి.
11. ఒక వ్యక్తికి రెండు కన్నా ఎక్కువ అ బ్యాంక్ అకౌంట్లు ఉన్నట్లయితే NPCI చేయించాలి
12. గవర్నమెంట్ ఉద్యోగి, ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి జగనన్న అమ్మ ఒడి వర్తించదు

గతంలో అమ్మ ఒడి పంపిణీ చేసినప్పుడు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం 1000/- అన్ని పాఠశాలల్లో వసూలు చేశారు. వాటి వినియోగంపై ఎలాంటి సమాచారం లేదు. మొదట్లో ఒక కుటుంబం ఇద్దరికి వర్తిస్తుంది అన్నారు. ఇప్పుడు ఒక్కరికే అంటూ మోసం చేస్తున్నారు. 2021 - 2022 విద్యా సంవత్సరానికి కోవిడ్ కారణంగా అమ్మ ఒడి అందించలేదు. ఈ నియమ నిబంధనలతో ఈ ఏడాది కూడా గండి పడేలా ఉంది. ముందే రాష్ట్రంలో విద్యా వ్యవస్థలో ఉన్నత ప్రమాణాలు లేవు. విద్యా భోదన చేసేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తగినంత మంది లేరు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన లేదు, మధ్యాహ్న భోజనంలో పౌష్టిక ఆహారం అందిస్తున్నారా అంటే అదీ సరిగా ఉండదు. ఉచిత పుస్తకాలు పంపిణీ ఫర్వాలేదు. ఇక యూనిఫారం, బ్యాగుల నాణ్యత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు చెప్పాలి. ఇచ్చే పథకాలలో కోతలు. పేదవాడికి ఉపయోగపడని ఏ పథకం అయినా వ్యర్థమే. రత్నం కాదు రత్నంలా భ్రమింపచేసే రంగు రాళ్లు.

- టీం నారీస్వరం

# ఘనంగా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు

## వల్లూరులో..



ఆచంట నియోజకవర్గం, వల్లూరు గ్రామంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలె జయంతి సందర్బంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళ్ళర్పించి, వైసీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చేస్తున్న అన్యాయంపై ఒంటి కాళ్లపై నిలబడి నిరసన తెలియచేసారు. జనసేనపార్టీ జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు బలహీన వర్గాలు ఐనటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీల నిరుద్యోగ యువతకు అందాల్సిన సబ్సిడీ లోన్స్ విడుదల చేయకుండా జాప్యం చేస్తూ కాలయాపన చేస్తూ యువతకు అన్యా యం చేస్తుందని, గత టీడీపీ ప్రభుత్వం నాలుగేళ్లు పాటు సబ్సిడీ లోన్స్ ఇవ్వకుండా మోసం చేస్తే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బడుగు, బలహీన వర్గాలకు అందాల్సిన నిధులను వైసీపీ కార్యకర్తలును కార్పొరేషన్ చైర్మన్‌లను, డైరెక్టర్లను చేసి వారికీ జీతాల రూపంలో దోచిపెడుతున్నారని, కార్పొరేషన్ ఏర్పాటు చేయడం వల్ల పేదలకు ఒరిగింది ఏమిలేదని, కేవలం కార్పొరేషన్ ఏర్పాటు చేసి వైసీపీ కార్యకర్తలుకు పదవులిస్తే సరిపోదని కార్పొరేషన్‌కి నిధులు విడుదల చేయాలని, కానీ వైసీపీ ప్రభుత్వం కార్పొరేషన్ నిధులు విడుదల చేయకుండా జాప్యం చేస్తూ యువతకు అన్యాయం చేస్తేస్తున్నారని, ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి బడుగు, బలహీన వర్గాల యువతకు అందాల్సిన సబ్సిడీ లోన్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. జనసేనపార్టీ జిల్లా జాయింట్ సెక్రెటరీ రావి హరీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అందాల్సిన సబ్సిడీ లోన్స్ విడుదల చేయకుండా యువతకు అన్యాయం చేస్తున్నారని, ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి మోసం చేసారని, కనీసం సబ్సిడీ లోన్స్ వస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి ఏర్పడుతుందని, కనీసం ఇప్పుడైనా సబ్సిడీ లోన్స్ విడుదల చేసి బడుగు, బలహీన వర్గాల యువతకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయుకులు యేడిద బాలు, కడిమి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో..

ఉండ్రాజవరం మండలంలోని ఉండ్రాజవరం గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల



అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ, ఉండ్రాజవరం జనసేన నాయకులు హనుమంతు వెంకన్న, జనసైనికులు వాకాటి పాండురంగారావు, ఆళ్ళ రమణ, వాకాటి వరప్రసాద్, హనుమంతు పండు, మాగాపు రాము, కైగాల ప్రసాద్, బత్తుల సత్యసాయి, గంధం నాగు, హనుమంతు బాలాజీ శంకర్, హనుమంతు ప్రసాద్, ఇర్రి మోహన కృష్ణ, కొల్లాటి సురేష్, బత్తుల సురేష్, రావిశెట్టి మణికంఠ పాల్గొని పూలేకి నివాళులర్పించారు.

## విజయనగరంలో..



మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కలెక్టరేట్ కూడలిలో ఉన్న పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు అదాడ మోహనరావు మీడియాతో మాట్లాడుతూ సామాజిక అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, అక్షరం ద్వారానే అణగారిన వర్గాలు అభివృద్ధి చెందుతాయని నమ్మి, వారి అభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని, ఇటువంటి మహనీయున్ని అన్ని తరాలవారు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), వంక నరసింగరావు, దంతులూరి రామచంద్ర రాజు (రమేష్ రాజు)డోల, రాజేంద్ర ప్రసాద్, జోయ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడలో..



జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన సామాజిక సంస్కర్త పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రెడ్డిపల్లి గంగాధర్, జల్లి రమేష్, విజయవాడ నగర కమిటీ సభ్యురాలు రజిని, జనసేన నాయకులు పులి శెట్టి శివ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరులో..



శతాబ్దం క్రితమే అంటరానితన నిర్మూలన కోసం, కుల అస్పృశ్యత నిర్మూలన కోసం, సామాజిక న్యాయం కోసం, స్త్రీ విద్య కోసం తన జీవిత పర్యంతం కృషి చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. జ్యోతిరావు పూలే 195 పుట్టినరోజు సందర్భంగా సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, ఆడపిల్లల చదువు కోసం ఆయన చేసిన కృషిని ప్రతీఒక్కరూ తేలుసుకోవాలనీ, అందుకోసం జ్యోతిరావు పూలే జీవిత చరిత్రను అందరూ చదవాల్సిన అవసరం ఉందన్నారు. లోకకల్యాణం కోసం ఎందరో మహానుభావులు తమ జీవితాలను త్యాగం చేశారని, కేవలం జయంతి, వర్ధంతి నివాళులు అర్పించటమే కాకుండా వారు చూపిన మార్గాన్ని అనుసరించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జ్యోతిరావు పూలే స్ఫూర్తితో తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా కుల వ్యవస్థ మీద, సామాజిక న్యాయం మీద ఒక నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి, ప్రధాన కార్యదర్శి నారదాసు ప్రసాద్, కార్యదర్శి నక్కల వంశీ, దళిత నాయకులు కొండూరు కిషోర్, నాయకులు అన్నదాసు సుబ్బారావు, తుమ్మల నరసింహ, సుధా నాగరాజు, కొనిదేటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రామనవమి వేడుకలు

## విజయవాడ 47వ డివిజన్‌లో..



శ్రీరామ నవమిని పురస్కారించుకుని విజయవాడ 47వ డివిజన్‌లో జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షుడు వెంపల్లి గౌరీ శంకర్ ఆధ్వర్యంలో పానకం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్, జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ అదేశానుసారం ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ విజయం తథ్యమన్నారు. పవన్ కల్యాణ్ సీఎం అయితే రాష్ట్రంలో రామరాజ్యం తథ్యమన్నారు. గడిచిన రెండు ఏళ్లలో కరోనా విజృభిస్తూన్న నేపథ్యంలో రాష్ట్రంలో ఏ పండుగ నిర్వహించటానికి వీలు లేకుండా పోయిందని, ఈ పండుగ నుంచి కరోనా విజృభిస్తున్న తగ్గు ముఖం పట్టి ప్రజలు సాధారణ జీవితం సాగించాలని కోరుతున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో సాగుతున్న ఆరాచక పాలనకు శుభం కార్డు వేయాలన్నారు. జనసేన పార్టీకి ప్రజాధరణ పెరుగుతుందని, పార్టీని సిద్ధాంతలను ప్రజల్లోకి తీసుకెళ్లెందుకు డివిజన్ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జనసైనికులు నిరంతరం కృషి చేస్తున్నారని అనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెవుల శ్రీనివాస్ బాబు, పొట్నూరు శివ శంకర్, రాళ్ళపూడి గోవింద్, గోకాడ ఉమా శంకర్, మలమంటి ఆంజనేయులు, మల్లపురెడ్డి అప్పారావు, బంటుమిల్లి రాంబాబు, శనివారపు శివ, నల్లబిల్లి కనక రావు, బసవ సాయి, చందు, కుర్మా రావు, సాయి కల్యాణ్, చిరంజీవి, నరేంద్ర, జిళ్ళెల అనిల్ కుమార్, ఆకారపు విజయకుమారి, కరణం దివాకర్ జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరంలో..



శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం ఉదయం స్థానిక టీచర్స్ కాలనీలో ఉన్న కోదండరాముని ఆలయం, కామాక్షి నగర్ లో ఉన్న శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో జనసేన పార్టీ అభివృద్ధి కోసం, ప్రజలు యోగక్షేమాలతో, ఆయు రారోగ్యాలతో ఉండాలని, త్వరలో జనసేన పార్టీ అధికారంలోకి రావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు రెండువందల మంది భక్తులకు పానకం, ప్రసాదం పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జనసైని కులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## గుడివాడలో..



పట్టణ స్థానిక బస్టాండ్ సెంటర్లో శ్రీరామనవమి సందర్భంగా ప్రజలకు పులిహార అందజేసిన గుడివాడ పట్టణ జనసైనికులు. ఈ సందర్భంగా గుడి వాడ పట్టణ జనసేన నాయకులు మాచర్ల రామకృష్ణ (ఆర్కే) మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా శ్రీరామనవమి వేడుక ఘనంగా నిర్వహించామని, ఆ రాముడు వారి దయ వల్ల ప్రజలు అందరూ బాగుండాలని, మంచి పం టలు పండి రైతులు ఆనందంగా ఉండాలని మన రాష్ట్రం అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే జనసేన ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరీం చేతుల మీదుగా ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా కులమతాల అతీతంగా అంద రం కలిసికట్టుగా ఉండి మన రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మెకానిక్ మూర్తి, అయ్యప్ప, జగదీష్, చరణ్, సాయి, జనసైనికులు పాల్గొన్నారు.

# పవన్‌కల్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం



## ముదినేపల్లిలో..

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక, సమయానికి ధాన్యం డబ్బులు పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంట చేతికి వచ్చే సమయానికి వాతావరణం అనుకూలించక నానా ఇబ్బందులు పడుతూ, సరైన సమయంలో రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందకపోవడం ఆంధ్ర రాష్ట్ర రైతులు పడుతున్న బాధలు చూసి చలించిపోయి జనసేన పార్టీ రైతులు, కౌలు రైతులకు తాము ఎంతోకొంత వారి కుటుంబాలకు అండగా ఉండాలనే ఆలోచనతో మరణించిన రైతులకి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ 5కోట్లు రూపాయలు ప్రకటించారు. ఇది ఎంతో సంతోషకరమైన విషయమని వారు తెలిపారు. వారు మాట్లడుతూ పవన్ కళ్యాణ్ ఇప్పటికి ఎప్పటికి రైతుల పక్షపతి అని దేశంలోనే రైతులకు పెన్షన్ అందించాలని గొప్ప ఆలోచన మేనిఫెస్టోలో ప్రకటించిన వ్యక్తి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ ఒక్కటే అని తెలిపారు. రైతులకి ఎలాంటి ఆపద వచ్చిన పవన్ కళ్యాణ్ ముందు ఉంటారు అని గతంలో కూడా తుఫాన్ కారణంగా నష్టపోయిన కృష్ణ, గుంటూరు జిల్లాల రైతులను అయన పరామర్శించి అయన ఆదుకున్నారని తెలిపారు. ముదినేపల్లి మండల అధ్యక్షులు వీరంకి వెంకయ్య, కృష్ణ జిల్లా సంయుక్త కార్యదర్శి వేల్పూరి నానాజీ, కృష్ణ జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబెర్ చెన్నంశెట్టి చక్రపాణి, ముదినేపల్లి మండల జనసేన పార్టీ నాయకులు మోటేపల్లి హనుమా, పోకల కృష్ణ, కూనపరెడ్డి రాజా, దాసరి నాగఆంజనేయులు, మండల జనసైనికులు వడ్లని ఆంజనేయులు, అబ్బిశెట్టి నరేష్, గుడిసె సురేష్, పాశం శ్రీను, ఎర్రంశెట్టి శివ ప్రసాద్, సుదాబత్తుల సాయిష్, అంబుల భరత్, అను కుమార్, భూపల రామ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## రాజోలులో..

జిల్లా, రాజోలు నియోజకవర్గం పొదలాడ గ్రామంలో రైతులందరూ కలిసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కౌలు రైతులు ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి లక్ష రూపాయలు చొప్పున విరాళం ప్రకటించిన పవన్ కళ్యాణ్‌కి కృత జ్ఞతతో రైతులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పంచదార చినబాబు, మేడిచర్ల రామకృష్ణ, సూరిశెట్టి లక్ష్మణరావు, శిరిగినీడి వెంకటేశ్వరరావు, శ్రీరామ్, జనసైనికులు, రైతులు పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పిఠాపురంలో..**

భారత రాజ్యాంగ రచయిత భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఒక దార్శనికుడు – భారత దేశంలో వెనుకబడిన వర్గాల్లోని ప్రజలకు కనీస హక్కులు, సామాజిక హోదా కల్పించడానికి విశేష కృషి చేశారు. సామాజిక స్థితి మరింత బాగుపడాల్సిన అవసరం ఉన్నా, అనాదిగా దళిత ప్రజలపై సాగుతున్న అరాచకాన్ని తెరపైకి తీసుకొచ్చి కనీసం చట్టం దృష్టిలో వారికి సమానత్వాన్ని కల్పించగలిగారు. మేధస్సు వంశపారంపర్యంగానే రానక్కరలేదని చెప్పడానికి అతను ఒక గొప్ప ఉదాహరణ. “ప్రజాస్వామ్యం అంటే కేవలం ఒక ప్రభుత్వాన్ని ఏర్పరచడం కాదు. సాటి మనుషుల పట్ల గౌరవ, పూజ్య భావం కలిగి ఉండడమే అసలైన ప్రజాస్వామ్యం” అని చెప్పిన కరుణాహృదయుడు, గొప్ప దార్శనికుడు, మహా మనిషి డా. అంబేద్కర్. మనది రాజకీయంగా ప్రజాస్వామ్యం అయినా పరిపూర్ణమైన సామాజిక ప్రజాస్వామ్యం కాదు. అంబేద్కర్ కలగన్న సామాజిక ప్రజాస్వామ్యం సాధించడంలో మనం ఇంకా సఫలం కాలేదు. ఆయన ఆశయ సారధి పవన్ కళ్యాణ్ సారథ్యంలో సామాజిక ప్రజాస్వామ్యం ఒక జనసేన పార్టీతోనే సాధ్యమన్నారు. అంటరానితనంపై ఎక్కుపెట్టిన ఆయుధం,కుల,మత రహిత ఆధునిక భారతదేశం కోసం అంబేద్కర్ తన జీవిత కాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. మన ఆశల దేశానికి రూపుకల్పించిన మహనీయుడు అంబేద్కర్ జయంతి సందర్భంగా నవభారత నిర్మాతగా, గొప్ప దేశభక్తునిగా, సామాజిక విప్లవకర్తగా చేసిన కృషిని స్మరించుకుందామని తెలిపారు.

**తిరుగుడుమెట్టలో..**





పశ్చిమగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం తిరుగుడమెట్ట గ్రామంలో జనసేన నాయకులు ఆధ్వర్యంలో నవ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాదనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల జనసేన నాయకులు, జనసేన వార్డు మెంబెర్ పోతుల దుర్గాప్రసాద్, అలాగే గ్రామ జనసైనికులు శ్యామ్, వీరేంద్ర, తాతరావు, చిన్నారావు, లక్ష్మణ్, రాంబాబు పాల్గొన్నారు.

**తునిలో..**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తుని నియోజక వర్గ జనసేనపార్టీ నాయకులు జనసేన శివ, ఉప్పలపాటి సీతారామరాజు ఆధ్వర్యంలో గొల్లఅప్పారావు సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలు స్మరించుకుని గొల్ల అప్పారావు సెంటర్లో, విరావరపు పేటలో ఎండలో ప్రయాణిస్తున్న ప్రజలకు మజ్జిగ పంచారు. చొడిసెట్టీ గణేష్, బోనం చినబాబు, జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు, ఎన్నారై మునికుమార్, గోగు రాంబాబు, చోడిసెట్టీ భాస్కర్, నల్లమాట్టి రాము, ఇందుగపల్లి శ్రీను, వాడపల్లి రాము, కొజ్జువరపు ఆనంద్ బాబు, సలాది ఉదయభాస్కర్, జనసేన నాయకులు, జనసైనికులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**లక్కవరపుకోటలో..**



భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను శృంగవరపుకోట నియోజకవర్గం, లక్కవరపుకోట మండలంలో జనసేన నాయకులు వబ్బిన సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బహుజన సమజ్వాజ్ పార్టీ ఈశ్వరరావు, సెర్చ్ కమిటీ సభ్యులు రామెల్ల శివాజీ మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయుల భావజాలం, ఆశయాలను ప్రతీ పౌరుడు మార్గదర్శకంగా తీసుకుని నవసమాజ, సమసమాజ నిర్మాణానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వబ్బిన సత్యనారాయణ కోట సెంటర్లో గల విగ్రహానికి ఇనుప నిచ్చెన నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గ నాయకులు పెడిరెడ్ల రాజశేఖర్ కూడా ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహం కార్యక్రమంలో విగ్రహానికి ఇనుప నిచ్చెన బహుకరిస్తానని తెలిపారు. దళిత నాయకులు సూరి దేముడు, అప్పారావు, గానివడ అప్పారావు, జనసేన నాయకులు జొన్నపల్లి సత్తిబాబు, రాంబాబు, మధు, చంటి నక్కరాజు సతీష్, గాలి అప్పారావు, వీరమహిళ వెంకట లక్ష్మి పాల్గొన్నారు.

**మార్కాపురంలో..**



ప్రకాశం జిల్లా మార్కాపురం జనసేనపార్టీ కార్యాలయంలో బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్రోద్యమ వీరుడిగా అన్నిటికీ మించి సమ సమాజ స్థాపకుడిగా కీర్తిని అందుకున్న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి జనసేనపార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి చిన్నా పాల్, పిన్నెబోయిన శ్రీనివాసులు, శిరిగిరి శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ వీరిశెట్టి శ్రీనివాసులు, దుగ్గి రామిరెడ్డి, పోటు.వెంకటేశ్వర్లు, ఖాజావలి, ఇ.శ్రీనివాసులు, సి. హెచ్. ఫణి, రమాకాంత్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

**విజయనగరంలో..**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 131వ జయంతి సందర్భంగా విజయనగరంలో 27వ డివిజన్లో జొన్నగుడ్డి వీధి, రామాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని జనసేన యువ నాయకులు, జిల్లా చిరంజీవి యువత జిల్లా డిజిటల్ కో ఆర్డినేటర్, కార్పొరేట్ అభ్యర్థి లోపింటి కళ్యాణ్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా జనసేనపార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర దళిత ఐక్య వేదిక అధ్యక్షులు అదాడ మోహనరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున ప్రజలకు సేవచేసే నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభిందనీయమని, ఇటువంటి సేవాకార్యక్రమాలతో ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలన్నారు. జనసేన ఝాన్సీ వీరమహిళలు, కార్పొరేట్ అభ్యర్థులు లోపింటి రామలక్ష్మి, మాతా గాయత్రి, జనసైనికులు, ఉనుకూరి వాసు, బోనుల పైడిరాజు, అంబటి రవి, చందక తేజ, యర్రంశెట్టి సురేష్, ఆనంద్, ఆది, కుమార్, చందక బుజ్జి, జనసేనపార్టీ సీనియర్ నాయకులు, జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు(బాలు), రౌతు సతీష్, వంక నరసింగరావు, పిడుగు సతీష్, యర్నాగుల చక్రవర్తి, రవిరాజ్ చౌదరి, మోపాడ అనిల్, బూర్లి వాసు, పళ్లెం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడలో..**



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా విజయవాడ మాల మహానాడు అధ్యక్షులు బండి బాలయోగి ఆధ్వర్యంలో స్థానిక అయ్యప్ప నగర్ ఘనంగా నిర్వహించారు. కృష్ణ పెన్నా కమిటీ సభ్యురాలు రావి సౌజన్య, 8వ డివిజన్ అధ్యక్షులు మట్టా వివేక్ కుమార్, 16వ డివిజన్ అధ్యక్షులు చందు శివరామకృష్ణ, 10వ డివిజన్ అధ్యక్షులు పార్వ శ్రీనాద్, వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆముదాలవలసలో..**



బడుగుబలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని ఆమదాలవలస నియోజికవర్గ జనసేన ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆముదాలవలస మున్సిపాలిటి పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యంగ నిర్మాత, సమ సమాజ స్థాపికుడు అంబేద్కర్ అని రామ్మోహన్ కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలనే ప్రధాన ఎజెండాగా జనసేన పయనిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు అంపిలి విక్రం, కొత్తకోట నాగేంద్ర, ఆమదాలవలస పట్టణ జనసేన నాయకులు గణేష్, రాము, కోటేశ్వరరావు, అశోక్, సురేష్, శ్యామలరావు, శ్రీనివాసరావు, పవన్ కుమార్, బగాది ఫణి తదితరులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళంలో..**



అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మరియు సమ సమాజాన్ని నిర్మించడానికి జీవితకాలం కష్టపడ్డ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జి సిగడం మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పులా మాల వేసి నివాళులర్పించారు. నిద్దాం సర్పంచ్ మీసాల రవికుమార్, మండల నాయకులు తాలబత్తుల పైడిరాజు, మీసాల రామకృష్ణ, ఎంపీటీసీ అభ్యర్థి బొల్లు రవికుమార్, చవితి హరీష్, మండ గురయ్య, కొప్పు సింహాచలం, దూసి చంటి, కొన్న సంతోష్ మరియు జనసేన బీజేపీ ప్రాంతీయ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

**మాడుగులలో..**



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చీడికాడలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో ఆ మహాత్మునికి నివాళులర్పించారు. ఆ మహాత్ముడు మన మధ్య లేకపోయినా బడుగు బలహీన వర్గాలు బాగు కోసం ఆయన రాజ్యాంగాన్ని రూపొందించారు. అయితే ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు ప్రజలకు అన్ని రకాలుగా ఇబ్బందులు కలిగిస్తున్నా మనల్ని మనం కాపాడుకోవడానికి ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా అంబేద్కర్ గారు రూపొందించిన రాజ్యాంగమే మనకు రక్షణగా ఈ రోజుల్లో ఉంటుంది. ఏమైనా అంటే ఈ ప్రభుత్వాలు అన్ని వర్గాలకి ప్రాధాన్యం ఇస్తున్నాం పదవుల్లో పెద్దపీట వేశాం అంటారు గానీ పేరుకే పదవులు ఇస్తారు అవి కూడా అలంకార ప్రాయంగానే ఉంటాయి. పదవులు వాళ్ళకి ఇస్తారు. పవర్ మీ చేతుల్లో ఉంటుంది. పదవులు ఇవ్వడమే కాదు వారికి బాధ్యతల్లో కూడా స్వేచ్ఛనివ్వాలి. ఇప్పుడు ఉన్న ఈ పరిస్థితుల్లో అంబేద్కర్ గానీ ఉండి ఉంటే ఆయన ఎంతో బాధపడేవారు ఆయన ఏ ఆశయంతో అయితే రాజ్యాంగాన్ని రూపొందించారో ప్రస్తుతం ఆ విధంగా జరగడం లేదు. బడుగు బలహీన వర్గాలకి న్యాయం జరగాలన్నా అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలన్నా అంబేద్కర్ ఆశయాలకు వారసుడు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వల్ల మాత్రమే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల్లో జనసైనికులు పాల్గొన్నారు.

**ఆచంటలో..**




భారతరత్న డా.బి.అర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మండలంలోని గుమ్మలురు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పవన్ కళ్యాణ్ ఆలోచన ఉంటుందని చెప్పారు. ఆయన ఆశయాలు మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు పిల్లలు అందరు మంచిగా చదువుకోవాలని తద్వారా జ్ఞానంపార్చన చేయాని చెప్పారు. అప్పుడే మనమందరం అంబేద్కర్ ఆలోచనకి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుడాల రాజేష్, కడలి రాంబాబు, వార్డ్ మెంబర్ దార్లంక శ్రీలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అనంత సాగరం మండలం బద్వేల్



రోడ్డు సెంటర్ వద్ద ఆ మహనీయుని విగ్రహానికి ఘన నివాళులు అర్పిస్తూ, అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే ఆయన ఆశయ సాధన కోసం నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గం జన సేన పార్టీ తరపున కృషి చేస్తానని తెలియజేశారు. మరొకసారి ఆత్మకూరు నియోజకవర్గం జనసేన పార్టీ తరపు నుంచి ఘనంగా అంబేద్కర్ జయంతి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ మస్తాన్, అనంత సాగరం మండలం జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సైఫుల్లా, మండల కార్యదర్శి,ఎం.పెంచలయ్య, ప్రసాద్ మహ్మద్ రఫీ, వహీద్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## నిడదవోలులో..



నిడదవోలు నియోజకవర్గంలోని ఉండ్రాజవరం మండలం లోని ఉండ్రాజవరం గ్రామంలో జనసేన ఆధ్వర్యంలో భారత రత్న అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు వీరమళ్ళ బాలాజీ, ఉండ్రాజవరం జనసేన నాయకులు హనుమంతు వెంకన్న, కనకం శ్రీను, ఆళ్ళ రమణ, వాకాటి వరప్రసాద్ జన సైనికులు హనుమంతు పండు, మాగాపు రాము, కైగాల ప్రసాద్, ఇర్రి మోహన కృష్ణ, కర్రి అస్మా, పత్తి సతీష్, నిమ్మకాయల మణికంట, కోలా వెంకట్, సంద్ర ప్రసాద్, తీగి రెడ్డి సాయి, మట్టా ప్రసాద్, తోట మణికంఠ, హనుమంతు సూరి, ప్రేమ్ కుమార్, భావన రమేష్, గుమ్మడి రమేష్, కాకిలేటి ప్రదీప్ బాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## దెందులూరులో..



దెందులూరు నియోజకవర్గ కేంద్రమైన దెందులూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దెందులూరు సెంటర్లో నియోజకవర్గ జనసైనికుల సమక్షంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాదాలకు నమస్కారం చేసి ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సమాజంలో సమాన హక్కుల కల్పించాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి దళితులకు అణగారిన వర్గాల వారికే కాకుండా అన్ని కులాల మతాల వారికి రాజ్యాంగంలో హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కే దక్కుతుందన్నారు. సమాజంలో ఒక్కొక్కరూ మరో అంబేద్కర్‌లా మారాలని జనసేన పార్టీ నాయకులు కొఠారు ఆదిశేషు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను 10 శాతం మాత్రమే అమలు చేయడం జరుగుతుందని మిగిలిన 90 శాతం కూడా అమలు చేస్తే ప్రతి ఒక్కరు సమానత్వంతో కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో దెందులూరు నియోజకవర్గ నాయకులు కొఠారు ఆదిశేషు, దెందులూరు మండల కాపుసంక్షేమ సేన అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడు, సేవ్ మిషన్ డైరెక్టర్ మేదిడ నికోలా,గెద్దల నరేంద్ర, గుబ్బల లక్ష్మణరావు, ఏనుగు రామకృష్ణ, నల్లమిల్లి రమేష్, పూజారి సీతారాం, కలపాల ప్రేమ్ కుమార్,సుంకర ప్రసాద్, దమ్ము సాయి, ఇప్పిలి రవి, వేగివాడ రామకృష్ణ, నిమ్మన రవికుమార్, రామకృష్ణ, తంబీ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో..




భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న, బాబా సాహెబ్ డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి మహోత్సవాల సందర్భంగా జిల్లా అధ్యక్షులు అండ్ అర్బన్ ఇంచార్జ్ టి.సి.వరుణ్ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, నగర ఉపాధ్యక్షులు సదానందం, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేశులు, వెంకట నారాయణ, చోటు, కార్యదర్శులు విశ్వనాథ్, సిద్ధూ, మురళి కృష్ణ, రాజేష్ కన్నా, సంపత్ కుమార్, శ్రీమతి.జక్కిరెడ్డి పద్మావతి, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, రాప్తాడు ఇంచార్జ్ సాకే పవన్ కుమార్, రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పసుపులేటి పద్మావతి, సంయుక్త కార్యదర్శులు విజయ్ కుమార్, విజయమ్మ, ఆకుల అశోక్, పవన్ కుమార్, జీవన్, వీరమహిళ రూప, కుళ్లాయమ్మ, నాయకులు పవనిజం రాజు, ఎంవీ.శ్రీనివాస్, సంతోష్, చిరు, మళ్లీ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశంలో..



భారత రత్న గ్రహీత, ప్రపంచ విజ్ఞాన ప్రదాత, భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి సందర్భంగా లింగ సముద్రం మండల కేంద్రంలోని కోటయ్య మందిర సమీపంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూల దండతో సత్కరించి పాలాభిషేకంతో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లింగసముద్రం మండలంలోని జంపాలవారిపాలెం, వెంగళాపురం, గంగపాలెం, అన్నెబొయినపల్లి అను గ్రామాలలో జనసేనపార్టీ తరుపున జిల్లా పార్టీ నిర్వహణ కమిటీ సభ్యులు కొనిదెల శ్రీనివాసులు, నాయకులు మార్త్రాటి బ్రహ్మయ్య, ఉమ్మడి కొండయ్య, మార్త్రాటి గణేష్, అజయ్ అరవింద్, జనసైనికులు అంబేడ్కరిస్ట్ ముద్దు బాలకోటయ్య పాల్గొని అంబేడ్కర్ ఆశయ సాధనలో దళిత, బహుజన మేధావులు ఏకం అవ్వాల్సిన సందర్భాన్ని వివరించారు.

## పాలకుర్తిలో..

సామజిక తత్వవేత్త,అణగారిన వర్గాల అభ్యున్నతికై పోరాడిన మహనీయులు అంబేద్కర్ అని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు మేడిద ప్రశాంత్



అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాలకుర్తి డివిజన్ కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావి, విద్యావేత్త అంబేద్కర్ అని తెలిపారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిమ్న జాతుల హక్కులకై పోరాడిన యోధుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయసాధనకై ప్రతి పౌరుడు పాటుపడాలని కోరారు. బహుజన వర్గాల స్వేచ్ఛ, సామానత్వం కోసం చివరివరకు పోరాడిన అంబేద్కర్ ఆశయసాధనకై జనసేన పార్టీ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఆకుల సైదులు, పూజారి సాయి, రవి, అజయ్, వినయ్, భరత్, తదితరులు ఉన్నారు.

## రాజాంలో..



భారత రాజ్యాంగ రూపశిల్పి, ప్రపంచ మేధావి, మానవ హక్కుల ప్రధాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఎన్ని రాజు ఆధ్వర్యంలో రాజాం నియోజకవర్గ జనసేన పార్టీ ఆఫీస్‌లో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఏ కులానికో, ఏ మతానికో, ఏ ప్రాంతానికో పరిమితం చేయలేమన్నారు. ఎందుకంటే ప్రతి భారతీయుని గుండెపై చెదరని ముద్ర వేసిన మహనీయుడు. అతని ఆశయాలను, సిద్ధాంతాలను సమన్యాయంతో ముందుకు తీసుకువెళ్తామని తెలియజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధిరలో..



జనసేన పార్టీ మధిర నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు వేముల వినయ్ కుమార్ నాయకత్వంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, సమాసమజాన్ని నిర్మించడానికి జీవితకాలం కష్టపడ్డ, బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల ప్రకారం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పార్టీని స్థాపించి ప్రపంచంలోనే ఏ రాజకీయ పార్టీ కూడా చేయని విధంగా ఆ మహనీయుల ఆశయాల అనుగుణంగా జీరో పాలిటిక్స్ తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ బడుగు బలహీన బహుజనులకు కులమతాలకు అతీతంగా పార్టీని ముందుకు తిసుకెళ్తున్న మహానుభావుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఏదైతే రాజ్యాంగం నిర్మించి భారతదేశంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు అండగా నిలబడిన చట్టాల ప్రకారంగా పార్టీ నడిపిస్తూ్తరన్నారు. ఆ మహనీయులు జయంతి సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో పూలమాలలు వేసి వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అరకులో..

అరకు నియోజకవర్గం దుంబ్రిగుడ మండల పరిధిలోగల కించుమండ హెడ్ క్వార్టర్ లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సాయిబాబా దురియా. మాదల శ్రీరాములు పొన్నేరి లక్ష్మణరావు, బంగూర్ రామ్దాష్, అల్లంగి రామకృష్ణ, చిన్న ప్రసాద్, రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెదురుకుప్పంలో..




బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తూ వెదురుకుప్పం మండలంలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని దర్శించిన వాళ్ళు ఒక సాత్వికతను పొందుతారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులు అవ్వాలనే కోరిక కలుగుతుందని తెలిపారు. అంబేద్కర్ అట్టడుగు స్థాయి నుండి ఆకాశానికి ఎదిగిన నాయకుడని, చాలా కష్టపడి పైకి వచ్చాడని, తల్లిదండ్రులు ఒక అపురూపమైన శిల్పాన్ని ఈ ప్రపంచానికి అందించారని ఉద్బోధించారు. నీవు ఇచ్చే వాడివిగా ఉండాలి, కానీ తీసుకునే వాడిగా ఉంటే, ఇచ్చే వాడు నీ మీద ఆధిపత్యం వహిస్తాడని, విద్య ఎంత ఇచ్చినా తరగదని, నీవు విద్యావంతుడు అయితే నీవు ఇచ్చేవాడు గానే ఉంటావని తెలియజేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నల్ల బోర్డు దగ్గరకు వెళితేనే ఉలిక్కి పడిన ఈ సమాజం ఆయన చేత రాజ్యాంగం రాయించుకోవలసి వచ్చిందని తెలిపారు. అంబేద్కర్ ఎన్ని అవమానాలు పొందారో ఆ తర్వాత అన్ని గౌరవాలు పొందారని ఉద్ఘాటించారు. మనిషిని ప్రేమించడం, మనిషిని సముత్తేజపరచటం అంబేద్కర్ దినచర్యలో భాగం అయిందని తెలిపారు. ఆయన కులం పునాదుల పెకలించాడని, లోయల్లో నుండి పైకి ఎదిగిన ప్రతిభావంతుడని కీర్తించారు. ప్రపంచంలో అట్టడుగు నుండి పైకి ఎదిగిన వారే సమాజాన్ని సరిగా అర్థం చేసుకున్నారని, అంబేద్కర్ మస్తకంతో రాజ్యాన్ని, పుస్తకంతో ప్రపంచాన్ని జయించాడని అభివర్ణించారు. కత్తి కంటే కలం గొప్పదని నిరూపించిన ఘనుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అభివర్ణించారు. మనిషిని ప్రేమించి మనిషి ప్రతిభను గుర్తించలేని ఈ దేశంలో, ఆయన ఎన్నో అవమానాలు అనుభవించి, ఈ అవమానాలు నా వారసులు అనుభవించ కూడదని నిర్ధారించుకుని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలియజేసారు. ధీరులు కష్టం వచ్చినప్పుడు కుంగిపోవడం, సుఖం వచ్చినప్పుడు పొంగిపోవడం చేయరని, వారు లభ్యం కాని దాన్ని సాధించడానికి అహర్నిశలు కృషి చేస్తారని, దాన్ని సాధించే ధీరోదాత్తను కలిగి ఉంటారని తెలిపారు. సంపద కంటే జ్ఞానం గొప్పదని, జ్ఞానం ప్రపంచాన్ని నడిపిస్తుందని ప్రతి ఒక్కరూ దీన్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఒక మనిషి ఒక విలువ అదే ఒక ఓటు అని, ఓటుకున్న ప్రాముఖ్యతను తెలిపారు. ప్రతి వ్యక్తిని గుర్తించడం, ఆ మనిషిలో ఉన్న ప్రతిభను గుర్తించడం, ఆ ప్రతిభ మానవ సమాజానికి ఎలా ఉపకరిస్తుందని గుర్తించడం వంటి లక్షణాలు పుణికి పుచ్చుకున్న వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అని అభివర్ణించారు. అంబేద్కర్ లో ఉన్న గొప్పతనం నిశితమైన దృష్టి, లోతైన పరిశీలన, విస్తృతమైన భావజాలం అని తెలిపారు. ఒక మనిషి ఒక మనిషిని ప్రేమిం చాలి, గౌరవించాలి, ఆత్మీయం చేసుకోవాలి, అదే మానవత్వమని అంబేద్కర్ లో ఉన్న ప్రతిభను గుర్తు చేశారు. కులం లేని మనిషి ఎంత ఎత్తు కైనా ఎదుగుతాడు, కులం లేని మనిషి ప్రపంచాన్ని ఇస్తాడని తెలియజేశారు. జనసేన నాయకులు యోగి, జనార్ధన్, శోభన్ బాబు, బుజ్జి, దేవేంద్ర, అంబేద్కర్ యువజన నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంక్షోభానికి వైసిపి అనాలోచిత విధానాలే కారణం

- అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు
- మొబైల్ ఫోన్ వెలుతురులో ప్రసవాలు రాష్ట్రంలో దుస్థితిని తెలియజేస్తున్నాయి
- పవర్ హాలిడే ప్రకటనలతో పారిశ్రామిక అభివృద్ధి విఘాతం
- జనసేన ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న



గంగాధర నెల్లూరు, (జనస్వరం) : వైసిపి ప్రభుత్వ లోపభూయిష్ట నిర్ణయాలు, అనలోచిత విధానాలే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభానికి కారణమని జనసేన పార్టీ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న స్పష్టం చేశారు. గ్రామాలలో 11 నుంచి14 గంటలు, పట్టణాలలో 5 నుంచి 8 గంటలు, నగరాలలో 4 నుంచి 6 గంటలు చొప్పున అనధికార విద్యుత్ కోతలు విధించడంతో జనం అల్లాడిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మొబైల్ ఫోన్ల లైట్ల వెలుగులో ఆసుపత్రుల్లో ఆపరేషన్లు, ప్రసవాలు జరగడం చూస్తుంటే రాష్ట్రంలో విద్యుత్ సంక్షోభం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతుందని తెలిపారు. శనివారం పెనుమూరులోని మండల కేంద్రంలో విద్యుత్ సంక్షోభంపై మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక యూనిట్ 2 రూపాయలకే గ్రీన్ ఎనర్జీని తీసుకొస్తామని చెప్పి, ఇప్పుడేమో కోల్డ్ ఎనర్జీని 20 రూపాయలు పెట్టి కొంటుంది. ఇలాంటి లోపభూయిష్ట నిర్ణయాల వల్లే ఈ సంక్షోభం ఏర్పడిందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని, అల్పాదాయ వర్గాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చిన వైసీపీ నాయకత్వం ఇవాళ 57 శాతం చార్జీలు పెంచిందని దుయ్య భట్టారు. ఫ్యాను, రెండు లైట్లు, 15 గంటలు టీవీ చూసినా 150 యూనిట్లు ఖర్చు అవుతుందని, మరో 50 యూనిట్లు పెద్దమనసుతో అదనంగా ఇస్తున్నామని చెప్పి ఇప్పుడు విద్యుత్ చార్జీలు భారీగా పెంచి ఇళ్లలో ఫ్యాన్ వేసుకోకుండా చేశారని ఎద్దేవా చేశారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వారు కరెంటు కోతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పగలంతా తరగతి గదుల్లో ఉండి రాత్రులు ప్రశాంత నిద్రలేక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పరిశ్రమలకు ఇప్పటికీ వారాంతంలో ఒక రోజంతా విద్యుత్ కోతలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా మరో రోజు పవర్ హాలిడే ప్రకటించడంతో పరిశ్రమలు వారానికి రెండు రోజులు మూతపడుతున్నాయని తెలిపారు. అలాగే నిరంతరం పని చేసే పరిశ్రమలు ఇప్పుడు వాడుతున్న కరెంటు ఇక 50 శాతం మాత్రమే వాడాలని నిబంధన విధించారని తెలిపారు. దీనితో కోట్లాది రూపాయల పెట్టుబడి పెట్టిన పారిశ్రామిక వేత్తలు విద్యుత్ కోతలతో నష్టాల పాలవుతున్నారని తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధికి విఘాతం కలుగుతుందని తెలిపారు. 36 లక్షల మంది కార్మికుల ఉపాధిపై ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలియజేశారు. వ్యక్తిగత అజెండాతో జనసేన పార్టీని స్థాపించలేదు.. ప్రజలు బాగుండాలి, వారిని పల్లకి ఎక్కించాలని ఉద్దేశంతోనే పార్టీని రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రారంభించారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల నుండి పెరిగిన విద్యుత్ చార్జీల వరకు ప్రజల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. ఉద్యోగులు, కౌలు రైతులు ఆత్మహత్యకు జనసేన కారణం కాదు మీ విధానాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేము ప్రభుత్వ విధానాలు పాలసీల గురించి సమస్యల గురించి మాట్లాడితే వ్యక్తిగతంగా దూషిస్తున్నారు, మీరు వ్యక్తిగతంగా దూషణలకు దిగితే వాటిని ఎలా ఎదుర్కోవాలో మాకు బాగా తెలుసు అని ఎద్దేవా చేశారు. నోటికి వచ్చినట్లు మాట్లాడి మా సహనాన్ని పరీక్షించవద్దు అని హితవు పలికారు. పవర్ పర్చేజ్ అగ్రిమెంటు నుంచి పరిశ్రమలకు పవర్ హాలిడే ప్రకటించే వరకు వైసిపి అనాలోచిత విధానాలతో ప్రజలను ఎలా మోసం చేస్తున్నారో ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి వచ్చే ఎన్నికల్లో జనసేన జెండా ఎగరేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల యూత్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘువ, కార్వేటినగరం మండలం బూత్ కన్వీనర్ అన్నామలై, సంయుక్త కార్యదర్శి నవీన్ జనసైనికులు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యాలు తగదు

**మదనపల్లి, (జనస్వరం) :** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం పాలన మొదలు పెట్టాక రాష్ట్రంలో ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజలు పలు రకాలైన ఇబ్బందులు పడుతున్నారు. నాడు భవన నిర్మాణ కార్మికుల నుండి నేటి కౌలు రైతు వరకు ప్రతి ఒక్కరు స్వయంగా బాధితులు అయ్యారు. ఈ ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రశ్నించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ని ముఖ్యమంత్రి టార్గెట్ చేస్తూ మాట్లాడటాన్ని జనసేన తరపున తీవ్రంగా ఖండిస్తున్నమని చిత్తూరు జిల్లా జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సామాన్యుడు కూడా కనీసం 200 యూనిట్లు కరెంటు వాడతాడని చెప్పినా సీఎం ఇప్పుడు 30 యూనిట్లకే కరెంటు వినియోగ రేట్లు పెంచేశారని ఎద్దేవా చేశారు. 2004లో జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ఉన్న ఆస్తులను, ప్రస్తుతం ఇప్పుడు ఉన్న ఆస్తులు ఎంత అని చూస్తే అర్థమవుతోంది. దోపిడీ ఏ విధంగా జరుగుతోంది అనేది తెలుస్తోంది. గతంలో 16 నెలలు జైల్లో ఉండి 11 కేసులను ప్రతీ వారం కోర్టుకు వెళ్లి వస్తున్న వ్యక్తి, ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను దొంగలు అనడం విడ్డురంగా ఉందని తెలిపారు. అలాగే పెంచిన కరెంటు చార్జీల రేటు తగ్గించి, ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాల్సిన ప్రభుత్వం జనసేన అధ్యక్షుడిని టార్గెట్ చేయడం దారుణమని మండిపడ్డారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి తన ధోరణి మార్చుకోకపోతే 2024లో ప్రజలు సరైన బుద్ధి చెపుతారని దారం అనిత తెలిపారు.

## నారాయణస్వామికి పదవి మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద లేదు

### జనసేన నాయకులు యుగంధర్ పొన్న



**జి డి నెల్లూరు, (జనస్వరం) :** జగన్ కాళ్ళు మొక్కి మంత్రి పదవి తెచ్చుకున్న జి డి నెల్లూరు ఎమ్మెల్యే కె నారాయణస్వామి నియోజకవర్గంలోని రెండు మండలాలను తిరుపతిలో ఎందుకు కలపలేకపోయారని నియోజకవర్గం జనసేన ఇంఛార్జి పొన్నా యుగంధర్ నిలదీశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నారాయణస్వామికి తాను, తన కుటుంబం అంటే స్వార్ధం తప్పా! ప్రజా సమస్యలు పరిష్కరించాలన్న చిత్త శుద్ధి లేదని విమర్శించారు. నియోజక వర్గంలోని కార్వేటి నగరం వెదురుకుప్పం మండలాలను తిరుపతిలో చేర్చాలని ప్రజలు నెత్తీ నోరు కొట్టుకుంటున్నా స్వామి పట్టించుకోలేదన్నారు. ఎస్ అర్ పురం, పాలసముద్రం మండలాలను చిత్తూరులో ఉంచడంలో ఆయన విఫలమయ్యారని చెప్పారు. దీంతో నాలుగు మండలాలను నగరి రెవెన్యూ డివిజన్లో కలిపారని విమర్శించారు. మంత్రి పదవి కోసం ప్రాధేయపడిన విధంగానే మండలాల కోసం ఎందుకు ప్రయత్నం చేయలేదని నిలదీశారు. ఉప ముఖ్యమంత్రి హోదా అనుభవిస్తూ మూడేళ్ల పాటు తన స్వార్థప్రయో జనాలు చూసుకున్నారు తప్ప ప్రజల అభివృద్ధి గూర్చి పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇప్పుడైనా మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా వెదురు కుప్పం, పెనుమూరు, పాలసముద్రం మండలాలలో రెవెన్యూ సమస్యలపై ఉన్నత స్థాయి కమిటీ వేసి దేశానికి వెన్నుముక అయిన రైతులకు న్యాయం చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. వెదురుకుప్పం, కార్వేటినగరం మండలాలను బాలాజీ జిల్లాలో కలిపే వరకు జనసేన పార్టీ తరపున పోరాటం ఆగదని తెలిపారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం

### 47వ డివిజన్ అధ్యక్షుడు గౌరీ శంకర్



విజయవాడ, (జనస్వరం) : రాష్ట్రంలో ఎండల తీవ్రతలు ఎక్కువ అవుతున్న నేపధ్యంలో జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ అదేశానుసారం బుధవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు విజయవాడ 47వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వెంపల్లి గౌరీ శంకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కల్యాణ్ స్ఫూర్తితో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం జిల్లాలో రైతు భరోసా యాత్ర సందర్భంగా పవన్ కల్యాణ్ ప్రవేశపెట్టిన "సంక్షేమ నిధి" ఏర్పాటు చేయటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అధికారంలో ఉండి కూడా ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలను కనీసం పరామర్శించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ, బాధితులకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అండగా తన కష్టార్జితం నుంచి రూ.50లక్షలు చెక్కులు అందజేశారని తెలిపారు. 2024లో కచ్చితంగా జనసేన పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మల్లమటి ఆంజనేయులు, ముద్దాన రామారావు, మొం డేటి దేవానంద్, పులిపాటి రంగనాయకులు, చెవుల శ్రీనివాస్ రావు, గోకాడ ఉమాశంకర్, రాళ్లపుడి గోవిం ద్, కరణం దివాకర్, పొట్నూరి శివశంకర్, హిమ వతి కుమార్, పత్రపల్లి జగదీష్, జమ్ము సాయి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాలు ప్రారంభం

### పరిగి మండల జనసేనపార్టీ ఆధ్వర్యంలో



**పరిగి, (జనస్వరం) :** శ్రీరామనామ సందర్భంగా పరిగి మండలం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మోదా పంచాయతీ నాయకులు, జిల్లా సంయుక్త కార్యదర్శి శివ, మండల నాయకులు విష్ణు, హనుమంతు రామాంజనప్ప, అశోక్, పాపన్న, నారాయణ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ ఆశయ సాధనసేవా దృక్పథంతో మోద గేట్ నందు చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు రమేష్, మండల నాయకులు నారాయణస్వామి, మధన్ మోహన్, శివ శంకర్, అనిల్, ఈశ్వర్, రాజు, దివాకర్, సతీష్, నాగభూషణం, సాయి, సురేష్, ధనుంజయ, పాల్గొన్నారు.

### గుమ్మలూరు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో




**ఆచంట, (జనస్వరం) :** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం, పోడూరు మండలం గుమ్మలూరు గ్రామంలో జనసేనపార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం దాత కొప్పినిడి శ్రీనివాసరావు, గ్రామ జనసేనపార్టీ అధ్యక్షులు కడలి రాంబాబు, మండల అధ్యక్షులు గుడాల రాజేష్ చేత రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా జాయింట్ సెక్రెటరీ రావిహరీష్ మాట్లాడుతూ మా గ్రామంలో గత సంవత్సరం జనసైనికులు సహకారంతో మూడు నెలలు పాటు చలివేంద్రం నిర్వహించామని, ఈ సంవత్సరం కూడా జనసైనికుల సహకారంతో వేసవి కాలం ముగిసేవరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంగళదాసు దానయ్య, జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్, పెనుగుండ మండల అధ్యక్షులు కంబాల బాబులు, ఆచంట మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, పెనుమంట్ర మండల అధ్యక్షులు కోయ కార్తీక్, జనసేన నాయకులు షేక్ మహ్మద్ అలీ, జనసేనపార్టీ వార్డు మెబర్ శ్రీమతి దార్లంక ధనలక్ష్మి, కడలి శ్రీనివాస్, మద్దింశెట్టి హరికృష్ణ, మళ్ళాజు పవన్, తోము రమేష్, పిల్లా వంశీ, అరేడి హరికృష్ణ, నక్కా మధుబాబు, కొప్పినిడి పవన్, మద్దింశెట్టి నాగు, సిహెచ్ భాను, కొప్పినిడి పవన్, బందారు వినయ్, తోట అంజి, కొర్రా రాంబాబు, దార్లంక సిద్దు, తూము బాలాజీ, దూడే విజయ్ కుమార్ పాల్గొన్నారు.

### పురుషోత్తపురం జనసేనపార్టీ ఆధ్వర్యంలో

**పురుషోత్తపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త తమ్మిరెడ్డి శివ శంకర్ ఆదేశాలతో శ్రీరామ నవమి సందర్భంగా ఉరిటి లక్కీ గోవిండ్, వీర మహిళ ఉరిటి లీలా దేవి, పురుషోత్తపురం జనసేన నాయకులు, జనసైనికులు ఆధ్వర్యంలో 94వ వార్డ్ పురుషోత్తపురంలో జనసేన పార్టీ చలివేంద్రం మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ నాయకులు పిన్నింటి పార్వతి, గున్న రమాదేవి, వబ్బిన శ్రీకాంత్, కంచిపాటి మధు, మోటూరి చైతన్య, బలగా వైకుంఠ రావు, సంతోష్, మెండ సతీష్, నరేష్ పాత్రుడు, రాళ్లపల్లి శివాజీ, షకీబ్, రాజు, అప్పు, పురుషోత్తపురం జనసేన నాయకులు ఈశ్వరరావు, ఎర్నీ రాజు, శేఖర్, ఎన్.కృష్ణ, కళ్యాణ్, జీ.కృష్ణ, సూరిబాబు, నవీన్, గోపాల్, పీ.వెంకటేష్, వై.వెంకటేష్, హర్షవర్ధన్, శ్రీను, బంగార్రాజు, శ్రావణ్, ధోని, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

### డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు




కొలిమిగుండ్ల, (జనస్వరం) : కర్నూలు జిల్లా కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డి పల్లి గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు కె.వి నాగేంద్ర, అశోక్, రానా, వంశీ, జ్ఞాన ప్రసాద్, మహమ్మద్, నరసింహ, సుగాలి అశోక్ పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం



**హుకుంపేట, (జనస్వరం) :** అల్లూరి సీతరామరాజు జిల్లా అరకు నియోజకవర్గం హుకుంపేట మండల పరిధిలో దుర్గం పంచాయితీలో జనసేనపార్టీ హుకుంపేట మండల స్థాయి సమావేశం నిర్వహించారు. హుకుంపేట మండల నాయకులు కాంబిడి సుధీర్ కుమార్, బలిజ కొటేశ్వరవు, పడల్ అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశంలో అనంతగిరి, అరకు, డుంబ్రిగుడా, పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలు నుంచి పెద్ద ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో ప్రతి మండలం పంచాయితీ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా దుర్గం పంచాయతీలో సమావేశమైన జనసైనికులు నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. మన్యంలో జనసేనపార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, పార్టీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మన్యం అల్లూరి సీతారామరాజు జిల్లాలో త్వరలో జనసేన పార్టీలో భారీస్థాయిలో చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో కార్యకర్తలకు నూతనోత్సాహం కలిగింది. ఈ కార్యక్రమంలో మండలస్థాయి నాయకులు, పార్లమెంట్ కమిటీ సభ్యులు మాదాల శ్రీరాములు, శెట్టి ఆనంద్, దూరియా సాయిబాబా, జవహర్, నాగరాజు, బాబురావు, సురకత్తి రాంబాబు, శ్రావణ్ కుమార్, శోభన్ బాబు, అర్జున్, మహేష్, భరత్, రాజ్ కుమార్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# జగన్ నాయకత్వంపై వైసీపీ ఎమ్మెల్యేలకు నమ్మకం పోయింది

**- ప్రజల్లోనే కాదు పార్టీ నాయకుల వద్ద కూడా జగన్ విశ్వాసాన్ని కోల్పోయారు**

**- రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదు, వైసీపీ కోటలు బీటలు వారడం తథ్యం**

**- ప్రచారం కోసం మాత్రమే ఉప ముఖ్యమంత్రి పదవులు**

**- దేవాదాయ శాఖకు పట్టిన గ్రహణం విడిపోయింది**

**- వెల్లంపల్లి శ్రీనివాస్‌ను తొలగించినందుకు ధన్యవాదాలు**




**విజయవాడ, (జనస్వరం) :** జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర అధ్యక్షులు రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అసంతృప్తులను చూసి వైఎస్ జగన్ భయపడుతున్నారని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షుడు పోతిన వెంకట మహేష్ అన్నారు. దమ్ముంటే బుజ్జగింపులు కాదు రాజీనామాలను ఆమోదించాలని, రెండు రోజుల కిందట ప్రెస్ మీట్ పెట్టి సజ్జల చెప్పారు. మమ్మల్ని ఎవరు బ్లాక్మెయిల్ చేయలేరని నేడు బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్ నాయకత్వంపై వైసీపీ ఎమ్మెల్యేలకు సైతం నమ్మకం పోయిందని, అందుకే తిరుగుబాటు చేస్తున్నారని, ఇదే చివరి అవకాశమని, రాబోయే ఎన్నికల్లో ఓటమి తప్పదన్నారు. బ్యానర్లు చించడం టైర్లు కాల్చడం పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడటంతో మొదలైన ఈ వ్యతిరేకత ఆందోళన వైసీపీ ప్రభుత్వాన్ని కూల్చేస్తారని, అవినీతిలో కూరుకుపోయిన ఈ ప్రభుత్వం ఈ రోజున సొంత పార్టీ నేతలు తిరుగుబాటు తో మరింత అతలాకుతలం కావడం తథ్యమని తెలిపారు. సీఎం జగన్ ఎమ్మెల్యేల చెవిలో పువ్వులు పెట్టారని, అ పార్టీ నేతలే ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, రెడ్డి సామాజిక వర్గాన్ని మోసం చేసారని రెడ్డి ఎమ్మెల్యేలు జగన్‌పై తిరుగుబాటు చేస్తున్నారని, కోటంరెడ్డి, బాలినేని, పిన్నెల్లి ఇందుకు ఉదాహరణ అని, దళిత మాజీ హోంశాఖ మంత్రికి అన్యాయం చేశారని. సుచరితని ఎందుకు తొలగించారో దళితులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రచారం కోసం మాత్రమే ఉప ముఖ్యమంత్రి పదవులని, వారికి బాధ్యతలు లేవని ఆయా వర్గాలను మోసం చేయడానికి మాత్రమే జగన్ రెడ్డి ఎత్తుగడ వేశారని, రాజ్యాంగంపై నమ్మకం అంటున్నారు... మరి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు పది శాతం రిజర్వేషన్లు తగ్గించి సుమారు 20 వేల మంది బీసీలు నష్టపోయారని తెలియజేశారు. 12 సంవత్సరాల నుంచి వైఎస్ జగన్ పల్లకి మోసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ భుజాలు ఆరిగిపోయాయన్నారు. దేవాదాయ శాఖకు పట్టిన గ్రహణం విడిపోతుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నామని, ఈ మూడేళ్లలో హిందువుల విశ్వాసాలు నమ్మకాలపై దాడి జరిగిందని, ఇది కేవలం అసమర్థ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ వల్లేనని, వెల్లంపల్లి శ్రీనివాస్‌ను దేవాదాయ శాఖ మంత్రిగా తొలగించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఇక మిగిలింది పశ్చిమ నియోజకవర్గ ప్రజలు వెల్లంపల్లి శ్రీనివాస్‌ను ఓడించటమే మిగిలిందని తెలిపారు. వెల్లంపల్లి శ్రీనివాస్‌కి మంత్రి పదవి తొలగించేందుకు ఒక్క కార్పొరేటర్ కూడా రాజీనామా చేయలేదని, దీన్నిబట్టే పశ్చిమ నియోజకవర్గంలో వెల్లంపల్లి శ్రీనివాస్ స్థానం ఏంటో అర్థమవుతోందన్నారు.

## గడప గడపకు జనసేన పార్టీ



**ఆలూరు, (జనస్వరం) :** కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం పీ. కోటకొండ, దుప్పనగుర్తి గ్రామాల్లో ఆలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప జనసైనికులతో కలిసి పర్యటించారు. అక్కడున్న ప్రజలతో మమేకమై వైసీపీ వైఫల్యాలు కుడి చేత్తో ఇచ్చి, ఎడమ చేత్తో తీసుకోవడం. నిత్యావసర సరుకుల పైన, విద్యుత్తు, చెత్త పనులు, ధరలు కనీ సం 10-20 శాతం అదనపుగా (పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే) ఇలా వైసీపీ వైఫల్యాలు చర్చిస్తూ, 2024 జనసేనకి పట్టం కట్టాలని కోరారు. జనసేన షణ్ముఖ వ్యూహాలు (ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు కోసం) ప్రజలకు వివరిం చారు. అలాగే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కౌలు రైతుల ఆత్మహత్యలు (రాష్ట్రంలోనే అత్యధికంగా కర్నూలు జిల్లాలో 353 రైతులు ఆత్మహత్య చేసుకు న్నారు) చేసుకున్న వారికీ అండగా ఉండేందుకు రూ.5 కోట్ల రూపాయలు కేటాయించి జనసేన పార్టీ తరఫున ప్రతి కుటుంబాన్ని పరామర్శించి త్వరలోనే అందజేస్తారు. జనసేన పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉంటుంది. అధికా రం వచ్చిన తర్వాత చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ జనసేన నాయకులు మగ్బుల్, బడేసా, ఆంథోని, నందు, వీరేష్, ఖలీల్ పాల్గొన్నారు.

## జనసేనపార్టీ జెండా ఆవిష్కరణ




**పాలకొండ, (జనస్వరం) :** వీరఘట్టం మండలం పనసనందివాడ గ్రామ ప్రజలు, జనసైనికులు ఆధ్వర్యంలో జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకొండ నియోజకవర్గ జనసేన నాయకులు గర్భాన సత్తిబాబు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం సభ వేదికపై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని ప్రజా ధనాన్ని దోచుకుని ప్రజాస్వా మ్యాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని, అధికారంలో రాకముందు హామీల వర్షం కురిపించిన జగన్ రెడ్డి ప్రజలపై పన్నుల భారం అత్యధికంగా విధిస్తూ నిత్యా వసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకే విధంగా చేస్తున్నారని మండిపడ్డారు. 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తానని అమాంతంగా రేట్లు పెంచి ప్రజల నెత్తిపై భారం మోపుతున్నారని కరెంట్ కోతలతో ప్రజలకు నరకాన్ని చూపిస్తున్నారని ఈ వైసిపి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పంట నష్టం వచ్చి చనిపోయిన కౌలు రైతులకు ఈరోజు పవన్ కళ్యాణ్ లక్ష రూపాయల చొప్పున ఇవ్వడానికి జనసేన పార్టీ తరఫున ఐదు కోట్లు ప్రకటించారని తెలియచేశారు. జనసైనికులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని జనసైనికులు వాళ్ల ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలని హితవు పలి కారు. అలాగే గ్రామ స్థాయిలో బలమైన మార్పు తీసుకొస్తామని 2024 లో పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అనిల్ కుమార్ యాదవ్ నోరు అదుపులో పెట్టుకో

**- పవన్ కళ్యాణ్‌ని విమర్శించే స్థాయినీది కాదు**

**- అధికారంలో ఉండి మీరు చేయలేని సాయం మేము చేస్తుంటే ఎందుకీ ఏడుపు?**

**- జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్**



**మార్కాపురం, (జనస్వరం) :** జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడిన తీరుపై జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మండిపడ్డారు. ఇప్పటికైనా పంథా మార్చుకొని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవు పలికారు. మంత్రి పదవి పోయిందని కుమిలిపోతు ఎలా అంటే అలా మాట్లాడితే సహిం చేది లేదని హెచ్చరించారు. అధికారంలో ఉన్న మీ పార్టీ అప్పులో ఉండి ఆత్మ హత్యలు చేసుకున్న కౌలు రైతులను ఆదుకోవాల్సీ ఉండగా మీరు స్పందిం చకపోతే ఆ కుటుంబాలను ఆదుకునెందుకు, ఆత్మస్థైర్యం కల్పించేందుకు ముం దుకు వస్తే, ఓర్చుకోలేక పిచ్చి పిచ్చిగా మాట్లాడితే జనసేన కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు. నీవు ఎమ్మెల్యేగా టీడీపీ, జనసేనలపై పోరాడుతాను అంటు న్నావ్ మంత్రి పదవి పోగానే నీలో పోరాటపటిమ తగ్గిందని నెల్లూరు ప్రజలు గుర్తించారని, ఇకపై నిన్ను ప్రజలు ఆదరించారని విమర్శించారు.

## అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన జనసేన నాయకులు పేడాడ రామ్మోహన్ రావు

**నరసాపురం, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, ఆముదాలవలస నియోజకవర్గ పొందూరు మండలం నరసాపురం గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ పేడాడ రామ్మోహన్ రావు హుటాహుటిన బయలుదేరి స్థానిక కార్యకర్తలతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే అధికార ప్రభుత్వం ఇళ్లను అనర్హులకు కేటాయించి, ఇటువంటి అర్హులైన పేద వారిని విస్మరిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం జనసేన పార్టీ తరుపున తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులను అందచేసి, భవిష్యత్తులో అన్ని రకాలుగా సహాయం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్ రావుతో పాటు స్థానిక నాయకులు, చిన్నం నాయుడు, రమణ, బాబురావు, సురేష్, శివ, లక్ష్మణ్, వసంత్, హరి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## పొరస్ ఫ్యాక్టరీ అగ్నిప్రమాదం సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ



**నూజివీడు, (జనస్వరం) :** నియోజకవర్గంలో అక్కిరెడ్డిగూడెంలో పొరస్ ఫ్యాక్టరీ అగ్నిప్రమాదం సంఘటనా స్థలాన్ని జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సూచ న మేరకు కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ పరిశీలించారు. అలాగే మృతుల కుటుంబాలను పరామర్శించి, కోటి రూపాయల నష్టపరిహారం చెల్లిం చాలని రామకృష్ణ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్, జిల్లా కార్యవర్గ సభ్యులు మురళీకృష్ణ, చింతల లక్ష్మీ, శ్రీనివాస్, రెడ్డి మణి, అధికార ప్రతినిధి శివరామకృష్ణ, మండల అధ్యక్షు లు రవికిరణ్, కృష్ణ, రాము, నియోజకవర్గ నాయకులు నాగబాబు, వెంకట్రావు, ఉమ, తేజస్విని, సురేష్, కిషోర్, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనపార్టీలోకి భారీ చేరికలు



అనకాపల్లి జిల్లా (జనస్వరం) పాయకరావుపేట మండలం నుంచి గజపతినగరం గ్రామానికి చెందిన గోశాల తాతారావు, మహంకాళి, రాము, వెంకటేష్, బాలాజీ, జగదీష్ శ్రీకాంత్‌తో పాటు టిడీపీ, వైసీపీ నుంచి 45 మంది జనసేన సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. వీరికి గెడ్డం బుజ్జి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బుజ్జి వారితో మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు కార్యక్రమాలను బలంగా ముందుకు తీసుకువెళ్లాలని గెడ్డం బుజ్జి అన్నారు. మీకు ఏ విధమైన సహాయం కావలసి వచ్చిన నిరంతరం అందుబాటులో ఉంటూ అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు.

# పవన్ కల్యాణ్‌పై వ్యాఖ్యలు సరికాదు

### జనసేన నాయకురాలు పెండ్యాల శ్రీలత

అనంతపురం, (జనస్వరం) : అనంతపురం జనసేనపార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత మాట్లాడుతూ మంగళవారం రైతు భరోసా యాత్రలో భాగంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అనంతపురం జిల్లాలో పర్యటించారు. ఆత్మ హత్య చేసుకున్న రైతు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఇది ఓర్వలేక రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై అర్థరహితమైన విమర్శలు చేస్తున్నారు. ప్రకాశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఆత్మ హత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు 7లక్షల రూపాయలు ఇస్తున్నామని చెప్పన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటన ఉందని తెలియగానే ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాల దగ్గరకు వెళ్లి మేము మీ అకౌంట్ లోకి 7 లక్షల రూపాయలు వేయిస్తాం, మీరు పవన్ కళ్యాణ్ సభకు వెళ్లవద్దని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను హెచ్చరించారని, పలు మీడియా కథనాలలో కూడా ఈ విషయం వెల్లడయింది. అయినప్పటికీ రైతు కుటుంబ సభ్యులు పవన్ కళ్యాణ్ కు అండగా ఉంటామని ధైర్యంగా సభకు వచ్చారు. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల మీద జిల్లా పర్యటనలకు వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్‌కి భయపడి మాత్రమే వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందే తప్ప నిజంగా ప్రజల మీద ప్రేమతో పనిచేయడం లేదు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మీరు పవన్ కళ్యాణ్ యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. నిజంగా యువతకు రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక మీ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల వల్ల ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువత తప్పుదోవ పడుతుందని తెలియజేస్తున్నామన్నారు.. ప్రస్తుతం రాష్ట్రంలో విపరీతమైన కరెంటు కోతలవల్ల ఇటు రైతాంగం గాని అటు పరిశ్రమలు గాని పూర్తిగా చతికల పడే పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. ముందు మీ ప్రభుత్వం ప్రజలకు కోతలు లేని కరెంటు అందించి రాష్ట్రంలో ఉన్న అనేక సమస్యలపై మీ ప్రభుత్వం దృష్టి పెట్టాలని, పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయి మీది కాదని పెండ్యాల శ్రీలత మీడియా ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు గుండాల మురళి, జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి పాల్గొన్నారు.



## రైతు కుటుంబానికి అండగా జనసైనికులు



**విశాఖపట్నం (జనస్వరం) :** మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం జియ్యమ్మ వలస మండలం అలమండ పంచాయతీ అప్పన్నదొర వలస గ్రామంలో గత పది రోజుల కిందట పట్లాసింగి పండయ్యా అనే రైతు 12 గొర్రెలు వేటకుక్కల దాడిలో మరణించారు. ఆ కుటుంబాన్ని జనసేన నాయకులు నేరడ బిల్లి వంశీ, వాన ఉపేంద్ర, గౌరీశంకర్ ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. జనసేన నాయకులుఅనంత్, రాజేష్, రజింత్, సంజు, శివాజీ, చిరంజీవి, రాంబాబు, గణేష్, భార్గవ్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు సదా ఆచరణీయాలు



**అమరావతి, (జనస్వరం) :** భారతదేశం బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలిచి ఉంది అంటే దానికి బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే కారణమని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆ రోజుల్లో న్యాయశాస్త్రం చదివి కూడా దేశ సేవ కోసం ఆ వృత్తిని తృణప్రాయంగా వదిలేసిన మహనీయుడని కొనియాడారు. ఆయన స్ఫూర్తితోనే అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కులాలను కలిపే ఆలోచన విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయం అనే సిద్ధాంతాలను పార్టీ ఏడు మూల సూత్రాల్లో పెట్టారని గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకలు హైదరాబాద్ జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు గౌరవంగా తలెత్తుకుని తిరిగే విధంగా ఆనాడు అంబేద్కర్ పోరాటం చేశారు. ఆ స్ఫూర్తిని ప్రతి ఒక్కరిలో నిలిపే విధంగా పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారు.

**- అహంకారంతో వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారు**

కులం పునాదులపై నీతినిగానీ, జాతినిగానీ నిర్మించలేమని అంబేద్కర్ చెప్పారు. ఆయన రాజ్యాంగం ద్వారా అందించిన విలువలను కాపాడుకుంటే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. అలా కాకుండా పదవులు ఉన్నాయనే అహంకారంతో వ్యవస్థలను నిర్వీర్యం చేస్తే భావితరాలకు అన్యాయం చేసిన వాళ్లం అవుతాం. స్వాతంత్ర్యం కోసం మన పెద్దలు ఎన్నో త్యాగాలు చేశారు. వారి పోరాటాల స్ఫూర్తిని భావితరాల్లో నింపాలి. ప్రజలకు ఉపయోగపడే విధంగా పద్ధతులు మార్చుకొని పాలన అందిస్తే కొత్త రాజకీయాలకు శ్రీకారం చుట్టిన వాళ్లం అవుతామని, అలా ముందుకెళ్లాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు అర్హం ఖాన్, తెలంగాణ రాష్ట్ర ఇంఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్, పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ఇంఛార్జ్ రాధారం రాజలింగంతో పాటు పలువురు నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

**నాగబాబు అధ్వర్యంలో మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో**

జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు నాగబాబు మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సేవలను ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పోతిన మహేష్, డా. పాకనాటి గౌతమ్ రాజ్, నయాబ్ కమాల్, చిల్లపల్లి శ్రీనివాస్, అమ్మిశెట్టి వాసు, రావి సౌజన్య, నేరెళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలపై మరోసారి భారం మోపిన వైసీపీ ప్రభుత్వం



ఆచంట (జనస్వరం) : రాష్ట్రంలో మరోసారి ఆర్టీసీ ఛార్జీలు పెంచి పేదలపై మోయలేని భారం వైసీపీ ప్రభుత్వం వేస్తుందని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసాక నష్టాలని సాకు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. ఆర్టీసీ ఛార్జీలు పెంచడం వలన ప్రైవేట్ రవాణా సంస్థలు అత్యధిక ఛార్జీలు వసూలు చేయడం వలన పేదలకు మరింత భారం అవుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధరలన్నీ రెట్టింపు అవడం వలన అన్ని రంగాల్లోను అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున పేదలను దృష్టిలో పెట్టుకుని వైసీపీ ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ ఛార్జీలు తగ్గించాలని లేని పక్షంలో ప్రజల్లో తిరుగుబాటు తప్పదని ఆచంట నియోజకవర్గం జనసేన నాయకులు జిల్లా సెక్రెటరీ చిట్టూరి శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ ముంతాజ్ బేగం ఆలీ, జిల్లా జాయింట్ సెక్రెటరీ రావి హరీష్ హెచ్చరిస్తు, ఆర్టీసీ ఛార్జీలు వెంటనే తగ్గించకుంటే జనసేనపార్టీ ఆధ్వర్యంలో ప్రజా క్షేత్రంలో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

## భారీగా పెరిగిన బస్సు ఛార్జీలు తగ్గించాలి

### మాదాల శ్రీరాములు



**అరకు (జనస్వరం) :** మాదాల శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న బహుమతులు మొదట ఇంటి పన్ను చెల్లించండి అన్నారు. తరువాత పెట్రోల్, డీజిల్, నూనె నిత్యావసర సరుకుల రేట్లు పెంచారు. నేడు బస్సు ఛార్జీలు పెంచి ప్రజల మీద భారం మోపుతున్నారు. సామాన్య ప్రజలకు రాష్ట్రంలో బతకనివ్వరా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా నుంచి ఇప్పుడి ప్పుడే ఆర్థికంగా కోలుకుంటున్న ప్రజానీకానికి తోడు పన్నుల పేరుతో దోచుకుంటున్న ప్రభుత్వం రోజుకో రేటు, మాటకు రేటు, పూటకో రేటు ప్రభుత్వ తీరుతో ప్రజలు ఆందోళన చెందున్నారు. ఓట్లు వేసిన పాపానికి ప్రజలకు మీరిచ్చే బహుమతి ఇదేనా అంటూ రాష్ట్ర వ్యాప్తంగా నేడు మాట్లాడుకుంటున్నారన్నారు. అయిన ప్రభుత్వ తీరు మారటం లేదు. ప్రభుత్వ ఆలోచన తీరు మరకపోతే వైసీపీ భూస్థాపితం అవ్వడంఖాయమన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచిన బస్సు ఛార్జీలు వెంటనే తగ్గించాలని, లేని పక్షాన జనసేనపార్టీ అధ్వర్యంలో ర్యాలీలు నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రభుత్వ తీరు మారే వరకూ పెంచిన ఛార్జీలు తగ్గించేవరకు జనసేనపార్టీ ప్రజల తరపున పోరాటం చేస్తామని మాదాల శ్రీరాములు తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌పై వైసీపీ నేతల వ్యక్తిగత దూషణలు మానుకోండి?

### కదిరి ఇంఛార్జ్ భైరవ ప్రసాద్



**కదిరి, (జనస్వరం) :** అనంతపురం జిల్లాలో మూడు సంవత్సరాల నుంచి అప్పుల బాధతో ఆత్మహత్య చేసు కున్న కౌలు రైతుల కుటుంబాలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పరామర్శించేందుకు వచ్చి 30 కుటుం బాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చెక్కులు అందజేశారు. అలాగే వారి కుటుంబాలకు, వారి పిల్లలు చదువుకోవడం కొరకు ప్రత్యేకనిధి ఏర్పాటు చేస్తామని తెలిపిన జనసేనపార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై వైసీపీ ఎమ్మెల్యేలు శంకర నారాయణ, ప్రకాష్ రెడ్డి వ్యక్తిగత దూషణలు, విమర్శలు, అవాకులు చవాకులు మాట్లాడడం మానుకుని, మీకు చేతనైతే మీ ప్రభుత్వ హయాంలో పూర్వపు అనంతపురం జిల్లాలో 175 మంది ఆత్మహత్య చేసుకున్న కౌలు రైతుల వారి కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం 7 లక్షల రూపాయలు అందివ్వాలని కదిరి జనసేనపార్టీ ఇంఛార్జ్ భైరవ ప్రసాద్ డిమాండ్ చేశారు. మాజీమంత్రి శంకర నారాయణ మీరు అసమ ర్థుడని మిమ్మల్ని ముఖ్యమంత్రి మంత్రిగా తప్పించారు. దాన్ని తట్టుకోలేక రైతులకు మంచి చేస్తున్న పవన్ కళ్యాణ్‌పై విమర్శలు చేస్తే ప్రజలు, జనసేనపార్టీ కార్య కర్తలు చూస్తూ ఊరుకోరు. నిన్ను తరిమి తరిమి రాళ్ళ తో కొట్టేరోజు దగ్గర్లోనే ఉందన్నారు. మీ ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి మీ ప్రభుత్వం రైతులకు చేస్తున్న అన్యాయం గురించి, తుంపర సేద్యంకు కావాల్సిన వస్తు వులు పైపులు, మల్చింగ్ షీట్లు, సింకర్లు లాంటివి గతం లో తొంభై శాతం సబ్సిడీపై ఇచ్చేవారు. మీ ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. అలాగే స్థానికంగా ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి, రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలాగా చేయండి. గతంలో మీరు మంత్రిగా ఎన్ని రోడ్లు వేయించారు అది ప్రజలకు చెప్పండి అంతే కాని పవన్ కళ్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు చేస్తే చూస్తు ఊరుకోమని తెలియజేసారు. నాయకులు న్యాయవాది రవీంద్ర, చలపతి, అనుప్రసాద్, చెక్క రమణ, లక్ష్మణ్, అంజిబాబు, శేఖర్, రాజేంద్రప్రసాద్, విష్ణు, నరేంద్ర, కార్తిక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కార్యకర్తలే జనసేనకు బలం

**అనంతపురం, (జనస్వరం) :** జనసేన పార్టీ దిన దినాభివృద్ధి చెందుతోంది అంటే అందుకు కార్య కర్తలే ప్రధాన కారణం. పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలే జనసేనకు బలం అని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కోర్టు రోడ్డులోని ఆయన కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన నగర కార్యవర్గ సభ్యులను ఘనంగా సత్కరించారు. లాయర్ జయరామిరెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమానికి రాయలసీమ ప్రాంతీయ కమిటీ సభ్యులు పెండ్యాల శ్రీలత, జనసేన లీగల్ సెల్ జిల్లా అధ్య క్షులు లాయర్ జి మురళీకృష్ణ, పెండ్యాల హరి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని అధికార వైసిపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు.



## డొక్కా సీతమ్మ చలివేంద్రం

**ఉరవకొండ (జనస్వరం) :** స్థానిక ఉరవకొండ పట్టణ లో మల్లేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా స్వామివారిని దర్శించుకునేకి వచ్చిన భక్తులకు దప్పికలు తీర్చడానికి జనసేన పార్టీ స్టేట్ ప్రోగ్రామింగ్ జనరల్ సెక్రెటరీ భవానీ రవికుమార్ సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేశారు. జనసైనికులు మల్లికార్జున విశ్వనాథ్ ఆధ్వర్యంలో లిడొక్కా సీతమ్మ చలివేంద్రం (మజ్జిగ) నిర్వహించడం జరిగింది. వజ్రకరూరు మండల అధ్యక్షులు కేశవ, ఉరవకొండ మండల ప్రధాన కార్యదర్శి తిలక్, కార్యదర్శి సురేష్, జనసైనికులు వేణు, హరి, మణికంఠ, రంగముని, విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పోరస్ కెమికల్ కర్మాగారంలో మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వాలి

**జనసేన అధినేత పవన్ కళ్యాణ్**

ఏలూరు, (జనస్వరం) : ఏలూరు జిల్లా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెంలోని పోరస్ కెమికల్ కర్మాగారంలో చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదం అత్యంత విషాదకరమని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఆరుగురు కార్మికులు మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. కష్టం మీద బతికే కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. ఎల్జీ పాలిమర్స్ దుర్ఘటనలో ఇచ్చిన విధంగానే పోరస్ ప్రమాదంలో చనిపోయినవారికీ రూ.కోటి చొప్పున పరిహారం అందించాలి. ఒక్కో ప్రమాదానికి ఒక్కో తరహా పరిహారాన్ని ప్రభుత్వం ప్రకటించకూడదు. ఈ ఘటనలో మరో 13మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. వీరికి మెరుగైన వైద్యం అందించి న్యాయబద్ధంగా పరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రసాయన కర్మాగారాల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకొంటున్నాయి. భద్రత ప్రమాణాల నిర్వహణపై అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలి. ఇటువంటి ప్రమాదాల నివారణకు కఠిన నిబంధనలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని శ్రీ పవన్ కళ్యాణ్ తెలిపారు.



# గాయపడిన జనసైనికుడికి అండగా నిలిచిన పెండ్యాల శ్రీలత, పెండ్యాల హరి



**అనంతపురం (జనస్వరం) :** అనంతపురం నగరంలోని 2వ డివిజన్ కు చెందిన క్రియాశీలక జనసేన కార్యకర్తలు వంశీ, శంకర్ లు ఈనెల 12వ తేదీన జనసేన పార్టీ రైతు భరోసా యాత్ర కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తూ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ సభ్యురాలు పెండ్యాల శ్రీలత, పెండ్యాల హరి జనసైనికుల ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం, కావలసిన మెడిసిన్ అందించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ రైతు భరోసా యాత్ర విజయవంతం అయినప్పటికీ ఇలాంటి సంఘటనలు జరగటం దురదృష్టకరమని అయినా జన సైనికులకు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, మేము ఎప్పుడు అండగా ఉంటామని గాయపడిన జనసైనికులు క్రియాశీలక సభ్యత్వం చేయించుకున్నందు వల్ల వారికి వైద్య బీమా కింద ఆర్థిక సహాయం అందేలా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాశెట్టి సంజీవ రాయుడు, వీర మహిళలు కాశెట్టి సావిత్రి, కుల్లాయమ్మ, శింగనమల నియోజకవర్గ నాయకులు ధంపెట్ల శివ, తోటప్రకష్, రామయ్య, జన సైనికులు చిన్నమారన్న, సురేష్, వెంకీ, మోక్షిత్, సునీల్, మనోజ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

### ప్రభుత్వ కార్యాలయాలకు ఆసుపత్రి భవనాలను కేటాయిస్తే

# ఉద్యమం తప్పదు : కిరణ్ రాయల్



**తిరుపతి (జనస్వరం) :** తిరుపతి మెటర్నిటీ హాస్పిటల్‌లో ఇప్పటికే గదులు చాలక పేషెంట్లు, అటెండెంట్లు ఇబ్బంది పడుతుంటే.. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయానికి భవనాలు కేటాయించాలనుకోవడాన్ని జనసేన తీవ్రంగా ఖండిస్తోందని జనసేన తిరుపతి ఇంచార్జ్ కిరణ్ రాయల్ తెలిపారు. రాయలసీమకే తలమానికంగా ఉన్న తిరుపతి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో ఇటీవల జరుగుతున్న కొన్ని సంఘటనలు కలవరపెడుతున్నాయి. అయితే తాజాగా హాస్పిటల్ కు చెందిన భవనాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలకు కేటాయించాలని ప్రయత్నించడాన్ని జనసేన తప్పుబడుతోం దని అన్నారు. భవనాలు ఖాళీగా ఉంటే ఆ భవనాల్లో పేషెంట్ల సహాయకులకు వసతి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. చెట్ల కింద ఎండలో పేషెంట్ల సహాయకులు అనేక అవస్థలు పడుతున్నారు. ఆస్పత్రిని ఆస్పత్రి అవసరాలకు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి. నూతనంగా ఏర్పాటు చేసిన పద్మా వతీ నిలయంలోని కలెక్టరేట్‌లో గదులు ఖాళీగా ఉన్నా.. పేదల కోసం నిర్మిం చిన హాస్పిటల్‌లో కార్యాలయం కేటాయించాలనుకోవడం దారుణమన్నారు. ఆస్పత్రి భవనాలను ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయిస్తే జనసేన ప్రత్యక్ష పోరాటానికి దిగి.. పేద రోగుల పక్షాన నిలుస్తుందని తెలియజేస్తుందని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం సహాయంతో గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ



**టెక్కలి, (జనస్వరం) :** శ్రీకాకుళం జిల్లా, టెక్కలి నియోజకవర్గము, సంత బొమ్మాళి మండలం, గోవిందపురం గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న గ్రామ సచివాలయంలో ప్రభుత్వ పథకాలు జాబితాలు, ఇంటిపన్ను వసూళ్లు రికార్డులు గ్రామ పంచాయతీ గ్రాంట్ రికార్డులు, పంచాయితీ సంబందించి పలు రికార్డులు సమాచార హక్కు చట్టం సహాయంతో తనిఖీ చేయడం జరిగింది. పాలనలో పారదర్శకత పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అవినీతికి తావలేకుండా, ప్రతి పేదవాడికి న్యాయం జరిగే విధంగా అలాగే గ్రామంలో జరిగే పనులకి సంబందించి నాణ్యత లోపాలు తెలుసుకొనుటకు సమాచార హక్కు చట్టాన్ని ప్రతి పౌరుడు ఉపయోగించుకోవాలి అంటూ జనసేన పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ తెలిపారు. అలాగే గోవిందపురం గ్రామపంచాయతీలో రికార్డుల పరిశీలనలో 2018–2019 సంవత్సరాలకు గాను ఎటువంటి ఇంటిపన్ను రసీదు పుస్తకాలు, ఛలానాలు లేవని, పంచాయతీకి స్టాక్ రిజిస్టర్ లేదని, పంచాయతీకి %+ూ% నెంబర్ లేదని తమ దృష్టికి వచ్చిందని మరిన్ని వివరాలు కావాలని తెలుపగ సెక్రటరీ వారం రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## పెంచిన ఆర్టీసీ విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం తగ్గించాలి



**అరకు (జనస్వరం) :** పెంచిన ఆర్టీసీ , విద్యుత్ ఛార్జీలను ప్రభుత్వం తక్షణమే తగ్గించాలని జనసేన పార్టీ జనసేన నాయకులు సాయిబాబా దురియ ఆధ్వ ర్యంలో అనంతగిరి మండలం బొర్రా జంక్షన్ వద్ద ప్ల కార్డులతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాయి బాబా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రాష్ట్రంలో ముఖ్య మంత్రి పదవులో కూర్చొనే పవర్ కల్పించండి అంటూ ప్రజలను వేడుకొన్న నేపథ్యంలో జగన్ రెడ్డిని పవర్ ఇచ్చి ముఖ్యమంత్రిగా ఎన్నుకొన్న అనంతరం మనకున్న విద్యుత్ పవర్‌ని తీస్తూ ఫ్యాన్ తిరక్కుండా చేసినటువంటి ఘనత మన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ద్వారా చూస్తున్నామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు ప్రతి పేదోళ్లకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సదుపాయం కల్పిస్తానని చెప్పిన మాటలను నాని ముఖ్యమంత్రి మర్చిపోయారేమో కానీ, రాష్ట్ర ప్రజలు వీటన్నిటిని పరిశీలిస్తూనే ఉన్నారని తెలిపారు. ఇంతే కాకుండా రాష్ట్రంలో నిన్నటి వరకు ఆర్టీసీ చార్జీలను పెంచి ప్రజలపై మరింత భారం మోపేందుకు ప్రభుత్వం కుట్ర గాని భావిస్తున్నామని, ఇవే కాకుండా నిత్యా వసర సరుకులు నేల నుండి ఆకాశం అందినంత వరకు అధిక రేట్లు పెం చారు, వీటన్నింటిపై నిత్యం ప్రజలు దృష్టి సారిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రజలు వైయస్సార్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరపడ్డాయని తెలి పారు. ఏదేమైనా రాష్ట్రంలోని ప్రజల సమస్యల పట్ల జనసేన పార్టీ ఇప్పుడు ఎల్లప్పుడు అండదండగా వారికోసం నిలబడుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి పెంచిన ఆర్టీసీ విద్యుత్ ఛార్జీలు మరియు నిత్యవసర సరుకులను రేట్లు తగ్గించాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు సన్యాసిరావు. రాజు. తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఒడికి ఆంక్షలు ఎందుకు : గానిగ బాషా

**కర్నూలు (జనస్వరం) :** వైసిపి ప్రభుత్వం నూతన ఆంక్షలను అమ్మఒడి పథకంలో ఎందుకు పెట్టిందని డబ్బులు ఇవ్వడానికా లేక అమ్మఒడి పథకం పక్కన పెట్టి మంగళం పాడేందుకా అని జనసేనపార్టీ నియోజకవర్గ మీడియా ఇంచార్జి గానిగ బాషా తెలిపారు. గానిగ బాషా మాట్లాడుతూ అమ్మఒడి లబ్ధిదారులకు చాలామందికి ప్రభుత్వం పెట్టిన ఆంక్షలు తెలియవని తెలిసినవారు కాళ్ళు అరిగేలా తిరుగుతున్న ఏదో ఒక నిబంధనలతో ప్రభుత్వ కార్యాలయాల దగ్గంకు వెళ్లి నిరాశతో వెనుతిరుగుతున్నారన్నారు. ఆధార్ కార్డ్ అప్డేట్ కోసం సచివాలయాలకు కుటుంబ వివరాలు తెలుసుకోవుటకు వాలంటీర్ల దగ్గరకు వెళ్లి పరిశీలించుకొని చివరిగా యన్.పి.సి.ఐ కొరకు బ్యాంకులకు వెళితే కెవైసి లేదని బ్యాంకులో చెయ్యరని బయట సి యస్ పి కు వెళ్లమని చెబుతున్నారు. తల్లులకు తలనొప్పిగా మారిన ఇన్ని ఆంక్షల్లో ఏదో ఒకటి లేక పోయినా అమ్మ ఒడి రాదని చెప్పడం చివరకు 300 యూనిట్లకు మించి విద్యుత్ వాడకం జరిగిన అమ్మఒడి కట్ చేస్తామని ప్రకటించడాన్ని గమనిస్తే గత సంవత్సరం ఇవ్వాల్సిన అమ్మఒడి ఇవ్వకుండా ప్రస్తుత సంవత్సరం జులైలో ఇస్తామని చెప్పి చివరకు ఇన్ని ఆంక్షలు విధించి రాబోయే రోజుల్లో అమ్మఒడి డబ్బులు ఎవరికి ఇవ్వకుండా పథకాన్ని దూరం చేసే పనిలో ఉన్నారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# నవరత్నాలలో ఒక రత్నం రాలిపోయింది

**జనసేన వీరమహిళ దారం అనిత**

మదనపల్లి ( జనస్వరం ) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలలో ఒకటి అమ్మ ఒడి పథకం 2021 –22 సంవత్సరానికి గాను జనవరిలో అమ్మ ఒడి పథకానికి సంబంధించిన సొమ్ము అమ్మల ఖాతాలలో పడలేదు. దీనికి ప్రభుత్వం కొత్త నిబంధన షరతులను తెరపైకి తెచ్చిందని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనిత అన్నారు. ఆమె మాట్లాడుతూ చదువుకునే బిడ్డతల్లి ఒకే చోట ఉండాలి కొత్తగా ప్రకటించిన జిల్లాలోని ఆధార్ కార్డు అడ్రస్ ఉండాలి అదే విధంగా కొత్త రేషన్ కార్డు ఉండాలి విద్యార్థి యొక్క అటెండెన్స్ 70 శాతానికి తక్కువ ఉండకూడదు. కరెంట్ బిల్లు 300 యూనిట్లు దాటి ఉండకూడదు ఈ యొక్క షరతులకు ఎవరు అర్హులు కారు కాబట్టి ఈ యొక్క పథకం కొనసాగదని అన్నారు. 2017 లో వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి తానే స్వయంగా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదివించడానికి ఆర్థిక స్తోమత లేదు కాబట్టి వాళ్ళు తమ పిల్లలను చిన్న వయసులోనే పనులకు పంపిస్తున్నారు. కనుక చదివించే బాధ్యత మా ప్రభుత్వం రాగానే తీసుకుంటామని చెప్పారు ఇదే విషయాన్ని పలు సార్లు ఎన్నికల ప్రచార సమయంలో జగన్ మోహన్ రెడ్డి గారు కూడా చెప్పారు. ప్రస్తుతం ఇచ్చిన మాట తప్పారు రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తేవడంతో వైఫల్యం.. విద్యాభ్యాసం పూర్తి చేసిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందింది పలు రకాలుగా ప్రజల నుండి వారిని పీడిస్తూ సొమ్ము వసూలు చేసే ప్రయత్నం చేస్తోందని అన్నారు. దీనిని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పిన మడమ తిప్పిన రాష్ట్ర ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో గద్దె దిగడం ఖాయం ప్రజలే సరైన సమాధానం చెబుతారని అన్నారు.

# రైతులకు నష్టపరిహారం అందించాలి

**జనసేన డిమాండ్**

**కర్నూలు (జనస్వరం) :** ఆళ్లగడ్డ నియోజకవర్గం, రుద్రవరం మండలం లో ఆలమూరు, చిత్రేనిపల్లె, ముకుందాపురం, హరినగరం, నరసాపురం, ముత్తలూరు గ్రామాలలో శుక్రవారం సాయంత్రం ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కురిసిన వర్షాల కారణంగా వర్రీ, మొక్కజొన్న, బొప్పాయి, అరటి పంటలతో నష్టపోయిన రైతులను పరామర్శించిన ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నెముక అన్నం పెట్టే రైతన్న కష్టాల్లో ఉన్నప్పుడు రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత వైఎస్ఆర్సిపి ప్రభుత్వానిదే అని తెలియజేశారు. నష్టపోయిన రైతులలో కౌలు రైతులు ఎకరాకు 30 వేలు కౌలు చెల్లించి లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలను సాగు చేస్తున్నారు చేతికి వచ్చిన పంట అకాల వర్షాలతో నష్టపోయామని ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించకపోతే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని తెలియజేశారు. రుద్రవరం మండలంలో 2000 ఎకరాలు వరి, 500 ఎకరాలు బొప్పాయి, 300 ఎకరాలు మొక్కజొన్న, 200 ఎకరాలు అరటి పంట నష్టం జరిగిందని తెలియజేశారు. వ్యవసాయ అధికారులు నష్టపోయిన రైతుల పొలాల దగ్గరికి వెళ్లి సమగ్ర సర్వే చేసి నష్టపోయిన ప్రతి కుటుంబానికి నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక పంపాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు కూడా బాధ్యతగా తీసుకొని నష్టపోయిన రైతు రైతు కుటుంబాలకు నష్ట పరిహారం అందేలా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్న 3000 కౌలు రైతు కుటుంబాలకు పవన్ కళ్యాణ్ గారు అధికారంలో లేకున్నా కుటుంబానికి లక్ష రూపాయలు సహాయం చేస్తున్న గొప్ప మనసున్న నాయకుడు పవన్ కళ్యాణ్ గారు అలాంటి వ్యక్తికి రైతులు అండగా ఉండాలని, త్వరలో ఆళ్లగడ్డ నియోజకవర్గంలోనూ కౌలు రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, రామిశెట్టి కుమార్, వేణు, చిన్న పెద్దయ్య, వీరయ్య పాల్గొన్నారు.